## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاعۡلَمُوۡۤا اَنَّمَاۤ اَمۡوَالُكُمۡ وَاَوۡلَادُكُمۡ فِتۡنَةٌ ۙ وَّاَنَّ اللّٰهَ عِنۡدَهٗۤ اَجۡرٌ عَظِيۡمٌ

అనువాదం: మీ ధనరాశులు, మీ సంతానము కేవలం ఒక పరీక్ష మాత్రమే. అల్లాహ్ వద్ద ఒక గొప్ప ప్రతిఫలమున్నదని తెలుసుకొనుడు.

(అన్‌ఫాల్ : 29).


بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ  نَحۡمَدُهٗ وَنُصَلِّيۡ عَلٰى رَسُوۡلِهِ الۡكَرِيۡمِ  وَعَلٰى عَبۡدِهِ الۡمَسِيۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَكُمُ اللّٰهُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 8 సంచిక : 22

వార్షిక చందా 600/-రూ॥

01 జూన్ 2023 క్రీ, శ. 11 జుల్ ఖాయిదా 1444 హి,ఖ. 01 ఎహ్‌సాన్ 1402 హి, శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِكۡ لَنَا فِيۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

ఒకవేళ ముసల్మానులందరు ఒకేరోజున ఇస్లాం నుండి బహిష్కరణ పొంది హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వంను తిరస్కరించి, తప్పుడు మార్గంను సూచించు తత్వవేత్తల వలే కేవలం దేవుడు ఒక్కడే అని విశ్వసించినచో సరిపోవునని, తమకు తాము పవిత్ర ఖుర్ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త( స.అ.సం) అనుసరణను వీడి, ఈ రెండు ప్రక్రియలు అసత్యమైనవని నమ్మకం కల్గినా కూడ వారి దృష్టిలో వీరందరు మత భ్రష్ఠులైనను విముక్తి పొంది, ఏలాంటి అవరోదములు లేకుండానే స్వర్గంలో ప్రవేశించెదరు.

అదే విధముగా ఈ దురదృష్ఠ కాలంలో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను విశ్వసించడం, మరియు విముక్తి పొందుటకు వారి( స.అ.స) ని అనుసరించడం తప్పనిసరి అని భావించనివారు ముసల్మానులలో అనేకులు జన్మించినారు, అంతేగాకా స్వర్గంలోకి ప్రవేశించుటకు కేవలం అల్లాహ్ తాలా ఒక్కడే అని అతనికి సాటి ఎవ్వరు లేరని విశ్వసించినచో సరిపోతుందని భావిస్తున్నారు. మరికొందరు కేవలం అసత్యమాడుచు, నన్ను బాధింపజేయుటకు లేదా తమ తప్పుడు అలోచనల వలన నాపై అనేక అపవాధులను సంధించుచున్నారు. ఈ అపవాధుల ఆధారంగా ప్రజలను ఈ జమాఅత్ నుండి వేరుచేయుటయే లక్ష్యంగా కొందరు ప్రయత్నిస్తుండగా, మరికొందరి స్వభావాలు ధార్మిక సూక్ష్మాంశాలను అర్ధం చేసుకొనుటకు ఆసక్తిని చూపించడం లేదు. వారి స్వభావంలో చెడు ఉద్దేశం లేకున్నను, అర్ధం చేసుకొను వివేకం గాని, లేదా వాస్తవాన్ని స్వయంగా పరీక్షించి తెలుసుకొనునంత పరిజ్ఞానం కూడ వారికి లేదు. అందువలనే నేను ఈ ఆంశం చివరిలో వారందరి అనుమానాలన్నింటిని దూరం చేయడమునే ఔచిత్యముగా భావించితిని.

ఈ అనుమానాలను దూరం చేయుటకు ప్రత్యేక శ్రద్ధ చూపవలసి ఉంటుందని నేను ఏనాడు భావించలేదు. ఎందుకనగా నేను రచించిన అనేక గ్రంధాలలో ఇలాంటి అభ్యంతరాలకు అనేక చోట్ల సమాధానాలు వ్రాసినాను. కాని ప్రస్తుత రోజులలో బటాలా ప్రాంతానికి చెంది అసిస్టెంట్ సర్జన్‌గా పని చేయుచున్నా అబ్దుల్ హఖీం ఖాన్ అనే ఒక వ్యక్తి గతంలో మన జమాఅత్‌లోని ఒక సభ్యుడు, కాని అతి తక్కువ కలయికల వలన, సత్పురుషుల సాన్నిహిత్యం లభించనందున, ధార్మిక వాస్తవాలు సరిగా తెలియనందున మరియు అహంకారం, మూర్ఖత్వంల కలయికల వలన, చెడు తలంపు, అనుమానపు కూపంలో కూరుకపోయినందున అతడు తన దురదృష్ఠం కొద్ది మతభ్రష్టుడయ్యి ఈ జమాఅత్‌కే బద్ద శత్రువుగా మారెను. అంతేగాకుండ తనకు సాధ్యమైనంతవరకు దేవుని దివ్యవంతమైన కాంతిని మసకబాపడం కొరకు తన మూర్ఖత్వపు రచనలలో విషంను విరజిమ్ముచు దేవుడు తన స్వహస్తలతో వెలుగునింపిన జోత్యిని ఆర్పుటకు ప్రయత్నించుచున్నాడు. అందుకొరకే సంక్షిప్తంగానైన అతని అపవాధనలలో ప్రజలకు ఉపయోగపడే కొన్నింటికైన సమాధానాలు వ్రాసి అందరికి చేరువయ్యేలా చూడలని నిర్ణయించుకొంటిని ఎందుకనగా ప్రజలు తమ పనులలో నిమగ్నమవుట వలన నా రచనలన్నింటిని చదివి ఆయా అపవాధనలకు సమాధానాలు వెతుక్కొవడం సాధ్యము కాని పని.

అందువలనే అబ్దుల్ హఖీం మతభ్రష్టుడగుటకు గల కారణాలను వ్రాయవలసి వచ్చుచున్నది. ఆ కారణాలు ఏమిటినగా, పరలోకములో విముక్తి పొందుటకు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించవలసిన అవసరం లేదని. అంతేగాకుండ దేవుడు ఒక్కడే, అతనికి సమానులు ఎవ్వరు లేరని విశ్వసించినచో (అతడు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త స.అ.సం ను అసత్యుడని భావించిన కూడ) విముక్తి లభించును అనునది అబ్దుల్ హఖీం యొక్క విశ్వాసం. ఈ విశ్వాసం ప్రకారం అతని దృష్టిలో ఒక వ్యక్తి ఇస్లాం నుండి మత భ్రష్టుడైనప్పటికి విముక్తి పొందగలడని, మతభ్రష్టులను శిక్షించినచో వారిపై దౌర్జన్యం చేసినట్లుగా భావించబడునను అర్దం. ఉదాహరణకు అబ్దుల్ ఘఫూర్ అనే వ్యక్తి మతభ్రషష్టుడై ఆర్యసమాజంలో చేరిపోయి తన నామంను ధర్మ్‌పాల్‌గా మార్చుకోని. పైగా రాత్రంభవళ్ళు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కించపర్చడం, దూషించడం వంటి పనులు చేయుచున్నా, అట్టి వ్యక్తి కూడ అబ్దుల్ హఖీం దృష్టిలో ఏ ఆటంకం లేకుండ స్వర్గంలో చేరును. ఎందుకనగా ఆర్యులు విగ్రహారధన చేయరు. కావున ఈ విశ్వాసము ప్రకారము ప్రవక్తల అవతరణ కేవలం వ్యర్ద మైన, అనవసర మైన ప్రక్రియగా మారునని వివేకవంతులందరు గ్రహించెదరు. ఎందుకనగా ఒక వ్యక్తి ప్రనవక్తను తిరస్కరించి, అతనితో శత్రుత్వం పెంచుకొని కూడ కేవలం దేవుడు ఒక్కడే అని విశ్వసించినంత మాత్రమునే విముక్తి పొందినచో, ఈ ప్రక్రియ ద్వారా ప్రవక్తలందరు ఈ ప్రపంచముపైకి కాలక్షేపంనకు పంపించబడుచున్నారని, జ లేదా వారు అవతరించకున్నను ప్రపంచములో పనులు కొనసాగును అని, మరియు వారి ఉనికితో ఈ ప్రపంచమునకు ఏ అవసరము లేదని అర్ధం. ఒకవేళ కేవలం దేవుడు ఒక్కడే అని, అతనికి సాటి మరెవ్వరు లేరని విశ్వసించడమే చాలినచో ఇది కూడ ఒక విధమైన అన్యారాధనయే అగును. ఎందుకనగా "లా ఇలాహా ఇల్లల్లాహు తోపాటు ముహమ్మదుర్రసూ లుల్లాహ్" ను మమేకం చేయడమైనది. వాస్తవానికి ఇలాంటి తప్పుడు విశ్వాసం కల్గిన వారు ముహమ్మద్ రసూలుల్లాహ్ అని ఉచ్చరించుటను కూడ అన్యారాధనగానే భావించెదరు, పైగా అల్లాహ్ తాలా తో పాటు మరేవరి నామమును మమేకం చేయకపోవడమే స్వచ్ఛమైన ఏకేశ్వర ఆరాధనగా భావించెదరు. అంతేగాక వారి దృష్టిలో ఇస్లాం నుండి భ్రష్టత్వం పొందినా కూడ విముక్తి కి ఎలాంటి అవరోధము లేకుండును. ఒకవేళ ముసల్మానులందరు ఒకేరోజున ఇస్లాం నుండి బహిష్కరణ పొంది హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వంను తిరస్కరించి, తప్పుడు మార్గంను సూచించు తత్వవేత్తల వలే కేవలం దేవుడు ఒక్కడే అని విశ్వసించినచో సరిపోవునని, తమకు తాము పవిత్ర ఖుర్ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త( స.అ.సం) అనుసరణను వీడి, ఈ రెండు ప్రక్రియలు అసత్యమైనవని నమ్మకం కల్గినా కూడ వారి దృష్టిలో వీరందరు మత భ్రష్ఠులైనను విముక్తి పొంది, ఏలాంటి అవరోదములు లేకుండానే స్వర్గంలో ప్రవేశించెదరు.

(10వ పేజిలో చదువుము)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ అబూహురైరహ్ రజియాల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనిఇలా విన్నవించుకున్నాడు. ప్రజలలో నేను ఎవరితో ఎక్కువగా మంచిగా వ్యవహరించాలి? . అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ తల్లి అని తెలిపారు. ఆ తరువాత ఎవరు? అని ఆ వ్యక్తి మరల అడిగినాడు. హుజూర్ (స) మీ తల్లి అని మరల సమాధానం ఇచ్చారు. ఆ వ్యక్తి ఆ తరువాత ఎవరు? అని మరల అడిగాడు. అప్పుడు కూడ హుజూర్ (స) మీ తల్లి అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత అతడు నాలుగవ సారి ఎవరు? అని అడిగాడు అప్పుడు హుజూర్ (స) నీ తల్లి తరువాత నీ తండ్రితోనే నీవు ఎక్కువ మంచిగా వ్యవపరించాలి. ఆ తరువాత సమీప బంధువులు అని తెలిపారు.

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అతని ముక్కు మట్టిలో కలియును గాకా! అతని ముక్కు మట్టిలో కలియును గాకా!. ( ఈ పదాలను హుజూర్ (స) గారు మూడు సార్లు పలికారు) అనగా ఆ వ్యక్తి దురదృష్ట వంతుడు, తప్పుచేయబడినవాడు. అప్పుడు ప్రజలు హుజూర్ ఆ వ్యక్తి ఎవరు? అని అడిగారు. అందుకు హుజూర్ (స) వృద్ధాప్యపు తల్లిదండ్రుల సేవ చేసి స్వర్గంను పొందని వ్యక్తి అని సమాధానం ఇచ్చారు.


ఈ సంచికలో ...........

1) 17 ఫిబ్రవరి 2023 నాటి జుమా ప్రసంగం ..........3 పేజిలో.

2) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర... 2వ పేజిలో........


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర. (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి త్యాగ స్ఫూర్తి.)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వస్సలాం గారి పావనమైన జీవితంలో వెలుగొందు ప్రత్యేకమైన అంశం హజ్రత్ ముహమ్మద్ సల్లెల్లాహు అలైహి వస్సలాం గారి స్వభావమునకు చెందిన సులక్షణాల పట్ల అత్యంత ప్రేమాభిమానలు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నైజంలో అల్లాహ్ తాలా పై గల అభిమానం తరువాత, వారి ప్రియతమ నాయకుడి అభిమానమే ఇస్లాం చరిత్రలో మరొకరు కనిపించని స్థాయిలో ఒదిగి పోయినది. అంతే గాక వారి (అ) కి వారి ప్రియతమ నాయకుడు, ప్రవక్తలందరికి అధిపతి, దేవుని ప్రేమ స్వరూపుడు. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా (స) గారి పట్ల త్యాగస్ఫూర్తిని, స్థాయిని చేరుకొనునంతగా అభిమానం కల్గియుండిరి.

మరొక విధముగా తెలుప దలచినచో ఆ మహ ప్రవక్త కోసం తన సర్వస్వంను అర్పించుటయే తన జీవిత లక్ష్యముగా భావించుకొనిరి. నిజమైన అభిమానమునకు కావలసిన అర్హతలన్నియు వారి (అ)లో గలవు. ఆ మహ ప్రవక్త అభిమానముతో వారి (అ) ప్రతి వెంట్రుక ముడిపడి యున్నది. లేదా ప్రవక్తల పట్ల అభిమానం, త్యాగ స్ఫూర్తిలో వారి(అ) పరిపూర్ణ ప్రావీణ్యత లభించినదని చెప్పుకోవచ్చును. ఇంతటి ప్రావీణ్యత నేటి వరకు ఏ ఒక్కరికీ కూడ లభించ లేదు, ఇకపై కూడ మరెవరికీ లభించదు. ఈ ప్రేమాభిమానాలు, ఆకాంక్ష వారి (అ) బాల్యం నుండి వారి అణువణువులో గలదు. వారు (అ) ఇట్లు తెలిపిరిః– అనగాః– ఓ రసూలుల్లాహ్ః– నేను పాలు త్రాగు వయస్సు నుండి నా అణువణువులో నీ అభిమానం ఒదిగి యున్నది. (ఆయినా కమాలాతే ఇస్లాం పుట;27)

అందువలనే యుక్త వయస్సు ఆరంభములోనే సత్య స్వప్నం ద్వారా వారికి తమ ప్రియతమ నాయకుడు, సృష్టికారకుడు హజ్రత్ ముహమ్మద్ (స) గారిని దర్శించుకునే భాగ్యము లభించినది. ఆ దర్శనభాగ్యం తరువాత నుండి వారి జీవితపు చివరి క్షణం వరకు ప్రవక్తగారి అభిమానంలో లీనమై జీవితంను గడిపిరి. (సీరతుల్ మహ్ది సంపుటి; పుట 550, రివాయత్ సంఖ్య 572) ప్రవక్త గారి ఆస్థానంలో ప్రథమ ప్రవేశంను గూర్చి అత్యంత అద్భుతముగా వర్ణించుతూ వారు (అ) ఇట్లు తెల్పిరిః–

యుక్త వయస్సు ప్రారంభ సమయంలో ఒక రాత్రి స్వప్నంను చూపాను. ఆ స్వప్నంలో నేను ఒక విలాసవంతమైన భవనంలో యున్నాను. అది చాలా పరిశుభ్రముగా, అందముగా యున్నది. ఆ భవనములో హజ్రత్ ముహమ్మద్ (స) గారిని గూర్చి చర్చించు కొసాగిరి. అచట ఉన్న జనులతో హుజుర్ గారు ఎక్కడు న్నారని నేను ప్రశ్నించితిని. వారు ఒక గది వైపు సంజ్ఞ చేసిరి. నేను ఇతరులతో కలసి ఆ గదిలోకి ప్రవేశించితిని. నేను హుజుర్ (స) గారి సన్నిదికి చేరుకోగానే హుజుర్ (స) గారు నన్ను చూసి చాలా ఆనందించిరి. వారి అంద చందాలు, వారి మృదుత్వము, వారి ప్రేమా, ఆప్యాయతలో కూడిన చూపులు నేటి వరకు నాకు గుర్తున్నవి. వాటిని నేను ఏన్నడు మర్చిపోలేను, వారి ప్రేమ నన్ను ఆకర్షించినది. వారి అందమైన రూపురేఖలు నన్ను వారి అభిమానిగా మార్చి వేసినవి. (ఆయినా కమాలితే ఇస్లాం, 546)

శ్రోతలారా!. ఈ దర్శనంలో దైవ ప్రవక్త ముహమ్మద్–ఎ–అరబీ (స) యొక్క తేజోవంతమైన ముఖము వారి (అ) ని ఎంతగా ఆకర్షించి నదనగా వారు (అ) శాశ్వతముగా హుజుర్ గారికి అంకితమైపోయిరి. వారు (అ) తమ ప్రపంచమునే మరచి పోయిరి కాని, ఇంత వైభవోపేతమైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వెలుగును మరచి పోలేక పోయిరి. వారి (స) స్పర్శలన్నింటిని చివరికి వారి హృదయము, మేధస్సును కూడ వారి ప్రియతమ నాయకుడి ఇష్టాను సారమే మలిచివేసిరి. అంతేగాకా తమ కంటూ ప్రత్యేకతయే లేనట్లుగా మహ ప్రవక్త పట్ల విధేయతను ప్రదర్శించితిరి. తమ ప్రియతమ నాయకుడిని అనుసరించగా కలుగు శుభములను గూర్చి వారు (అ) ఇట్లు తెల్పిరిః–

" అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రాహీం (అ), ఇస్హక్ (అ), ఇస్మాయిల్ (అ), యాఖూబ్ (అ), యూసూఫ్ (అ), మూసా (అ), మరియమ్మ కుమారుడైనా ఏసుక్రీస్తుతో సంభాషించినట్లు, సంబోధించినట్లుగానే మన మహ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో కూడ సంభాషించినాడని, సంబోధించినాడని, మరియు వారిపై అత్యంత తేజోవంతమైన, పావనమైన వాణి అవతరించినదని, అదే విధముగా నాకు కూడ ఆ విధమైన సంభాషణ, సంబోధన భాగ్యమును కూడ కల్గింపజేసినారని, కాని నాకు ఈ భాగ్యము కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ వలనే లభించినదని నేను ప్రమాణ పూర్వకముగా తెల్పుచున్నాను. ఒక వేళ నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజమునకు చెందిన వాడిని కానిచో, నా సత్కార్యములన్ని పర్వతములకు సమనామూగా యున్నా కూడా నాకు ఆ సంభాషణ, సంబోధన భాగ్యము లభించి యుండేది కాదు.

(తజల్లియాతే ఇలాహీ, రూహని ఖజాయిన్ సంపుటి 20, పుట 411–412)

మేము సర్వమునంతయు వారి నుండే పొందితిమి. ఇందుకు నీవే సాక్ష్యం దేవుడా!

ఆ సత్యమును ప్రదర్శించినది కేవలం ఈ దర్శన భాగ్యము మాత్రమే. మరల ఇట్లనిరిః–

"నేను ఏ ఉపాధ్యాయుని నామమును ఎరుగను – ఎందుకనగా నేను కేవలం ముహమ్మద్ ముస్తఫా (స) గారి పాఠశాలలోనే విధ్యను అభ్యసించాను."

అదే విధముగా తమ ప్రియతమ నాయకుడి వైభవమును కీర్తించుతూ వారు (అ) ఎంతో ఘనముగా ఇట్లు తెల్పిరిః–

నా తల, ముహమ్మద్ (స) గారి కాలి దూళికై అర్పితమైనది.

నా హృదయము ఎల్లప్పుడు ముహమ్మద్ (స)కే అంకితమై యుండును.

ప్రవక్త (స) తల నీలాల సాక్షిగా చెబుతున్నా, నేను ముహమ్మద్ (స) యొక్క తేజోవంతమైన ముఖంపై అర్పితుడనైనాను. ఈ మార్గంలో నన్ను హతమార్చినా, కాల్చి వేసినా కూడ నేను వారి ఆస్థానం నుండి వెనుదిరగను.

మొత్తానికి హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో వారు (అ) పూర్తిగా లీనమైయారు. ప్రపంచము నా గూర్చి ఏమి అనుకుంటుంది?. నా గూర్చి ప్రజలుఏ విధముగా సంభాషించు కుంటున్నారనే చింతన కూడ వారికి ఏమాత్రం ఉండేది కాదు. కేవలం వారికి, వారి నాయకుని పట్ల స్వచ్ఛమైన ప్రేమ ధ్యాస మాత్రమే ఉండేది.

దేవుని తరువాత ఒకవేళ నేను ఎవరినైన ఆరాదిస్తున్నచో అది కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంగారినే.

అలా చేయడం ఒకవేళ అవిశ్వాసమైనచో ప్రపంచములో నాకన్న పెద్ద అవిశ్వాసుడు మరెవ్వరు లేరని నేను తెలుపుచున్నాను.

దేవునిపై గల ప్రేమ తరువాత నేను హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో లీనమైనాను. ఒక వేళ ఎవరి దృష్టిలోనైన ఈ విషయం అవిశ్వాసమైనచో దేవుని పై ప్రమాణం చేసి తెలుపుచున్నాను, ప్రపంచములో అందరికన్న పెద్ద అవిశ్వాసున్ని నేనే.

వాస్తవమేమనగా ప్రేమాభిమానాలు గల ప్రపంచంలో ఇది చాలా అరుదైన పంక్తి.

**అభిమానాలు, త్యాగములు, స్ఫూర్తిల, ఆధారముః–**

ప్రియ శ్రోతాలారా! ప్రేమ, కస్తూరి సువాసన ఆ రెండు ఎంత దాచినా దాగవు. అన్ని చోట్ల వాటిని గూర్చి చర్చలు జరుగుతూనే ఉంటాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హృదయములో తమ నాయకుడు హజ్రత్ ముమమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం కోసం తమ ప్రాణాలను కూడ త్యాగం చేయుటకు సిద్ధపడునంత అభిమానం యుండెను. ఇందుకు ప్రపంచమే ఒక సాక్ష్యం. దైవదూతలు కూడ ఇందుకు సాక్ష్యమిచ్చిరి. తమ కుటుంబ సభ్యులు బందుమిత్రులు, ఇతరులందరు కూడ ఈ విషయన్ని అంగీకరించిరి. ఇదే ఆ ప్రేమాభిమానానికి చెరగని గుర్తింపు. అందువలనే అల్లాహ్! తాలా వారికి ఈ కాలపు మార్గదర్శకత్వపు బాధ్యతలను అప్పగించెను. అందుకే వారు ఇలా తెల్పిరిః–

"ఒక సారి నాపై దైవ వాణి అవతరించినది. దాని అర్థం ఏమిటనగా దైవదూతలు అన్వేషణలో ఉన్నారు. అనగా ధార్మిక పునరుద్ధరణ కోసం దైవాదేశముతో ఉత్తేజంలో ఉన్నారు. కాని ఆ కార్య నిర్వహణ కోసం సరైన వ్యక్తిని పొందలేక పొతున్నారు. అందుకే వారు అన్వేషించ సాగిరి. ఆ అన్వేషణలోనే నేను ఒక స్వప్నములో ఈ విధముగా చూసాను, కొందరు ఒక శ్రద్ధాలుడి కోసం అన్వేషించ సాగిరి. వారిలో ఒక వ్యక్తి నా ముందుకు వచ్చి నా వైపు సంజ్ఞ చేయుచు "హజ రజులున్ యుహిబ్బు రసూలుల్లాహ్" అనగా ఈ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితమైన అభిమానమును కల్గియున్నాడని తెల్పెను. ఈ పదము యొక్క భావం ఏమనగా ఈ కార్యనిర్వహణ కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమను కల్గియుండుట అనివార్యము. కావున ఆ అర్హత ఈ వ్యక్తిలో గలదు.

(బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహని ఖజాయిన్;598)

ఇతరుల సాక్ష్యం కోసం బాబు ముహమ్మద్ ఉస్మాన్ లక్నవి గారి ప్రసంగాన్ని ప్రవేశ పెట్టుచున్నాను. వారు 1918 సం॥లో ఖాదియాన్ వచ్చి ఒక హైందవ వ్యక్తి లాలా బదామల్, లేదా బహుశా లాలా మలామల్ను కలిసిరి, వీరి ఇరువురి పేర్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రచనలలో మనకు అనేక మార్లు మనకు తారస పడుతుంటాయి. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను బాల్యం నుండి చూసినారు (11వ పేజిలో.........)

# జుమా ప్రసంగము

ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవంగా జరుపుకుంటారు అని, ఈ సందర్భమును పురస్కరించుకొని సమావేశాలను నిర్వహించు కుంటారని ప్రతి అహ్మదియుడికి తెలుసును. కావున ఈ రోజును ఉద్దేశించి నేటి జుమా ప్రసంగంలో కొన్ని అంశాలను ప్రస్తావించుతాను.

ఆ కుమారుడికి అల్లాహ్ తాలా వైపు నుండి ప్రాపంచిక, ఆధ్యాత్మిక విద్యలు అనుగ్రహింపబడడం, చురుకుదనం, మేధస్సుకల్గియుండడం వంటి వాటితో ఇతర ప్రత్యేకతలు కల్గియుండడాన్ని తమవారు, అన్యులు అంగీకరించారు. చాలా బాగుగా తెలుసుకున్నారు. ఆయా విశిష్టతలను అంగీకరిస్తూ అన్యులు కూడ ఎంతో స్పష్టముగా తెలిపారు.

అనేక మంది అంధులు ఈ విశ్లేషణల ద్వారా దృష్టిని పొందగలరు. చెవిటి వారు వినికిడిని పొందగలరు. మూగవారు మాట్లాడగలరు, కుంటివారు, వైక్యలం గలవారు నడిచెదరు. అల్లాహ్ తాలా దేవదూతలు ఈ అంశంలో శుభములను కల్గించుగాకా!. ఏ లక్ష్యము కొరకు దీనిని ప్రచురించడం జరుగుతుందో ఆ లక్ష్యమును తప్పకుండ పూర్తి చేస్తుందని నమ్ముతున్నాను. అల్లాహుమ్మ ఆమీన్.

నేటి పాకిస్తాన్ ఉలమాలు మాత్రం " అట్టి ఖుర్ఆన్‌లో మార్పులు చేర్పులు జరిగాయి అందుకే మేము దానిని రద్దుచేస్తున్నాము అని అంటున్నారు. తఫ్సీరే సఘీర్‌ను పాకిస్తాన్‌లో రద్దు చేశారు. అట్టి ఖుర్ఆన్ గ్రంథాన్ని ఎవరు కూడ తమ ఇళ్ళలో దాచుకోరాదు. వారికి చెందిన న్యాయబద్ధులు, పూర్వపు ప్రజలు ఇలాంటి ఖుర్ఆన్ మరెక్కడ లేదు అని, చాలా ప్రశంసించదగిన గ్రంథమని, దీని ద్వారా ప్రజలు చాలా నేర్చుకోవచ్చునని కొనియాడుతుంటారు.

మొత్తానికి తఫ్సీరే కబీర్, తఫ్సీరే సఘీర్, ఫైవ్వాల్యూమ్ కామెంట్రిలను గూర్చి చర్చించడం జరిగింది. ఇప్పుడు నేను కొన్ని ఉపన్యాసాలను గూర్చి ఇతరుల అభిప్రాయాలను తెల్పుతాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక విజ్ఞాన సంపదను తమ ఉపన్యాసాల రూపంలో కూడ మన ముందు ప్రవేశపెట్టారు. వాటిని అన్యులు కూడ ప్రశంసించారు.

" విద్యావంతుడైన తండ్రికి విద్యావంతుడైన కుమారుడు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారి పేరు ఒక్కటే వారి ప్రసంగం యొక్క గొప్పతనానికి ఒక నిదర్శనం. " మరల ఇలా తెలిపారు. " నాకు కూడ ఇస్లామీయ చరిత్రను గూర్చి కొంత తెలుసును. కాని ముసల్మానులైన, ముస్లిమేతరులైన చాలా తక్కువ మంది మాత్రమే హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో చెలరేగిన విభేదాల అసలు కారణాల వరకు చేరుకోగలిగారు.

ఇస్లాం కేవలం తమ నిబంధనల ద్వారా ముసల్మానుల మంచి చెడులు మాత్రమే చూస్తుంది, ముస్లిమేతరులను గూర్చి ఏ మాత్రం పట్టించుకోదు అని నేను భావించడం చాలా తప్పుగా అనిపించింది. కాని నేడు హజ్రత్ ఇమాం అహ్మదియ్యా జమాఅత్ గారి ప్రసంగాన్ని విన్న తరువాత ఇస్లాం ధర్మము మానవ జాతి మొత్తానికి సమానమైన హక్కులను కల్పించునట్లుగా బోధిస్తుంది అని నేను విన్నందున నాకు చాలా సంతోషం కల్గుతుంది.

ఇలా అన్యుల అసంఖ్యామైన అభిప్రాయాలు ఉన్నాయి. అది కూడ వారికి కొంత సమయం, తక్కువ సమయం హుజూర్ (రజి)తో ఉండే అవకాశం లభించినది. చాలా అంశాలున్నాయి. నేను ముందే తెలిపాను. నేను వాటిని ఏకం చేయించాను. కాని సమయం లేనందున నేను కొన్నింటినే ప్రస్తావించాను. వాటిని కూడ సారంశముగానే ప్రస్తావించాను. అన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించలేదు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 17 ఫిబ్రవరి 2023, (17 తబ్లీఘ్ 1402 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ- اَلرَّحْمٰنِ الرَّحِيْمِ- مٰلِكِ يَوْمِ الدِّيْنِ-
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ- اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ-
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ-

ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవంగా జరుపుకుంటారు అని, ఈ సందర్భమును పురస్కరించుకొని సమావేశాలను నిర్వహించు కుంటారని ప్రతి అహ్మదియుడికి తెలుసును. కావున ఈ రోజును ఉద్దేశించి నేటి జుమా ప్రసంగంలో కొన్ని అంశాలను ప్రస్తావించుతాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు ఒక కుమారుడు జన్మిస్తాడు, అతడు అనేక సుగుణాలను కల్గియుంటాడు, అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక సహాయ సహకారాలు అతనికి తోడుగా ఉంటాయి అనేది ఈ భవిష్యవాణి యొక్క సారాంశం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయాన్ని , ఈ భవిష్యవాణిని ఈ విధముగా ప్రకటించారు. ఇలా తెలిపారు: సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُهٗ وَعَزَّ اِسْمُهٗ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్‌పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరుగాకా!.

అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాదుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖపర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును.

అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయీల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును.

అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. مَظۡهَرُ الۡاَوَّلِ وَالۡاٰخِرِ۔ مَظۡهَرُ الۡحَقِّ وَالۡعُلَاءِ كَاَنَّ اللّٰهَ نَزَلَ مِنَ السَّمَاءِ అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అంధ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. అప్పుడు తమ ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును. وَكَانَ اَمۡرًا مَّقۡضِيًّا

(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 5, పుట 647)

కావున ఈ భవిష్యవాణి ప్రకారం, హుజూర్ (అ) తెల్పిన ఆ నిర్ణయిత వ్యవధిలో కుమారుడు జన్మించాడు. ఆ కుమారుడికి హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ అని నామకరణం చేశారు. వారికి అల్లాహ్ తాలా ఖలీఫతుల్ మసీహుస్సాని స్థానంను కట్టబెట్టాడు. ఆ తరువాత చాలా కాలం తరువాత ఖలీఫ స్సాని రజి అల్లాహ్ తాలా నుండి సమాచారంను పొంది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ ముస్లేహ్ మౌవూద్ కుమారుడిని గూర్చి భవిష్యవాణి చేశారో ఆ కుమారుడిని నేనే అని బహిరంగముగా ప్రకటించారు.

ఆ కుమారుడికి అల్లాహ్ తాలా వైపు నుండి ప్రాపంచిక, ఆధ్యాత్మిక విద్యలు అనుగ్రహింపబడడం, చురుకుదనం, మేథస్సుకల్గియుండడం వంటి వాటితో ఇతర ప్రత్యేకతలు కల్గియుండడాన్ని తమవారు, అన్యులు అంగీకరించారు. చాలా బాగుగా తెలుసుకున్నారు. ఆయా విశిష్టతలను అంగీకరిస్తూ అన్యులు కూడ ఎంతో స్పష్టముగా తెలిపారు.

ఆయా విషయాలను తెలుసుకోవడానికి ముందు హుజూర్ రజి బాల్యంలో ఆరోగ్యపరంగా చాలా బలహీనముగా, అనారోగ్యముగా ఉండేవారు అని, కన్నులు బాధించేవి అని, ఒకానొక సమయంలో ఒక కంటి చూపు కూడ మందగించినది అనే విషయాన్ని కూడ గుర్తుంచుకోవాలి.

ప్రాపంచిక విద్యను అభ్యసించు విషయానికి వచ్చినచో వారు రజి చదవలేక పోయారు. స్వయముగా వారే రజి " అతి కష్టముగా నేను ప్రైమరి విద్యను అభ్యసించాను " అని తెలిపారు. కాని అల్లాహ్ తాలా వారికి ప్రాపంచిక, ధార్మిక విద్యలను నేర్పించుతాను అని వాగ్దానం చేసినందున అల్లాహ్ తాలా వారితో వివేకవంతులే ఆశ్చర్యపోయే విధముగా ఎంతో గొప్పగా జుమా ప్రసంగాలను, ఉపన్యాసాలను ప్రసంగింపజేశాడు. వారు రచించిన వ్యాసాలకు వారే ఒక ఉదాహరణ. ఈ విషయాన్ని అన్యులు కూడ అంగీకరిస్తారు.

వాటిలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించుతాను. ముందుగా వారి రజి గారి రచనలు, ఉపన్యాసాలు, వ్యాసాలు, జుమా ప్రసంగాలు, ప్రశ్నోత్తర సమావేశాలు వంటి వాటిని ఒకసారి పరిశీలించి చూద్దాం. పుస్తకాలు, ప్రసంగాలు, లెక్చరులు, వ్యాసాలు, సందేశాలు వంటివి ప్రచురించబడినవి లేదా ప్రచురణ దశను పూర్తి చేసుకోబోవుచున్నాయి. ఇప్పటి వరకు వారి రజి ఉపన్యాసాలు, ప్రసంగాలు వంటివి అన్వారుల్ ఉలూమ్ రూపంలో ప్రచురించబడుటకు 38 సంపుటిలుగా సిద్ధమైనాయి. ప్రసంగాలు, ఉపన్యాసాల మొత్తం సంఖ్యను చూసినచో 1424 . ఆయా 38 సంపుటిల మొత్తం పుటలు 20340. సుమారుగా ఇన్ని పుటలు అవుతాయి. తఫ్సీరే కబీర్, తఫ్సీరే సఘీర్ వంటి తఫ్సీరు పుటలను చూసినచో మొత్తం 28735 పుటలు అవుతాయి. 1808 జుమా ప్రసంగాలు కాగా, వాటి పుటలు 18705 అవుతాయి. 51 ఈదుల్ ఫితర్ ప్రసంగాలు గలవు. వాటి పుటలు 503 వరకు గలవు. 42 ఈదుల్ అజ్హా ప్రసంగాలు గలవు. వాటి పుటలను చూసినచో 405 వరకు గలవు. 150 వివాహ ప్రసంగాలు గలవు. వాటి సంఖ్యను చూసినచో 684 పుటలలో గలవు. షూరా ప్రసంగాలు కూడ 3 సంపుటిలలో ప్రచురించబడ్డాయి. వాటి సంఖ్యను చూసినచో 2131 పుటలు గలవు. ఇవన్నియు మరియు ఇతర సంపుటిల పుటలన్నింటిని ఏకం చేసి చూసినచో ఆయా పుటలు సుమారుగా 75000 వరకు చేరుకుంటాయి. రిసర్చ్ సెల్ సభ్యులు అల్ హకం మరియు అల్ ఫజల్‌కు చెందిన పత్రికలు 1913 నుండి 1970 వరకు పరిశీలించి చూశారు. వాటిలో మరికొన్ని ఉపన్యాసాలు మన ముందుకు వచ్చాయి. ఇప్పటి వరకు ఆ ఉపన్యాసాలు అన్వారుల్ ఉలూమ్ గాని మరే ఇతర పుస్తకాలలో గాని ప్రచురించబడలేదు. వాటిని కూడ లెక్కించినచో 55 వ్యాసాలు, 27 ఉపన్యాసాలు, 143 ప్రశ్నోత్తర సమావేశాలు, 222 శీర్షికలతో ఉపదేశాలు, 131 లేఖలు పరిగణలోకి వచ్చాయి. ఇది చాలా పెద్ద విజ్ఞాన సంపద.

ఇప్పుడు నేను అన్నింటి కంటే ముందుగా హుజూర్ రజి గారి విజ్ఞాన సేవలలో నుండి ఖుర్‌ఆన్ కరీం అనువాదం మరియు తఫ్సీరును గూర్చిన కొన్ని అంశాలను, వాటిని గూర్చి అన్యుల అభిప్రాయాలను మీ ముందు ప్రస్తావించుతాను. తఫ్సీరే కబీర్‌లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారు 59 అధ్యాయములను విశ్లేషించారు. అవన్నియు 10 సంపుటిలలో ఉన్నాయి. అలా చూసినచో వీటి పేజీలు 5907 వరకు గలవు. ఇవియే గాకా తఫ్సీరుకు చెందిన అనేక నోట్స్ కూడ లభించాయి. వాటి పేజీల సంఖ్య కూడ వేలల్లో ఉన్నాయి. ఏదో ఒక సమయంలో ఇవి కూడ ప్రచురించబడుతాయనే నమ్మకం ఉన్నది. అర్థవంతమైన సామూహిక ఖుర్‌ఆన్ సూక్తుల అనువాదం కూడ హుజూర్ రజి గారిదే. అది తఫ్సీరే సఘీర్ రూపంలో ఉన్నది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హుకు తమ జీవితపు చివరి ఘట్టంలో హుజూర్ రజి ద్వారనే పూర్తి ఖుర్‌ఆన్ మజీద్ యొక్క అర్థవంతమైన ఉర్దూ అనువాదం, దానికి తోడుగా సంక్షిప్తముగా నోట్స్‌తో కూడిన ఖుర్‌ఆన్‌ను ప్రచురించాలనే చాలా పెద్ద కోరిక ఉండేది.

యూరప్ పర్యటన నుండి తిరిగి వచ్చిన తరువాత 1955 వ సం॥లో హుజూర్ అధిక సమయం అనారోగ్యముగా ఉన్నప్పటికి కూడ అల్లాహ్ తాలా తన వాగ్దాత ఖలీఫాకు పరిశుద్ధ ఆత్మ ద్వారా ఎంత గొప్పగా సహాయంను అందించాడనగా, జూన్ 1956లో వేసవి కాలంలో మరి పర్వత ప్రాంతానికి వెళ్ళినప్పుడు అక్కడ హుజూర్ రజి గారు ఖుర్‌ఆన్ అనువాదంను నోటి చెబుతుండగా సేవకులు లిఖించేవారు. అలా ఈ ప్రక్రియ కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 25 ఆగష్టు 1956 రోజు అసర్ సమయం వరకు పూర్తి గావించబడింది. ఇది ఒక తోట ప్రాంతం. ఈ ప్రాంతం కలర్‌కహారుకు సమీపంలో ఉన్నటు వంటి ఒక చిన్నపాటి ప్రశాంతమైన వాతవరణం గల ప్రాంతం. అక్కడ వారు రజి ఒక చిన్నపాటి గ్రామాన్ని నిర్మింపజేశారు. అక్కడే ఈ అనువాద కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఆ తరువాత దానిని పున: పరిశీలించారు. ఆ తరువాత మూడవ సారి కూడ పరిశీలించారు. అప్పుడు తుది దశ లిఖించడం పూర్తి గావించ బడింది. ఆ తరువాత ప్రూపురీడింగ్ కూడ చేశారు. అలా చాలా పనులు పూర్తి అయినా తరువాత 15 నవంబర్ 1957లో తఫ్సీరే సఘీర్ రూపంలో ప్రచురించబడింది.

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 19, పుట 522-531)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తఫ్సీరే సఘీర్‌ను గూర్చి ఒక చోట ఈ విధముగా పేర్కొన్నారు. " నా అభిప్రాయం ప్రకారం నేటి వరకు ఖుర్‌ఆన్ కరీంను ఎందరో అనువాదించారు. కాని వారిలో ఏ ఒక్కరి అనువాదంలో ఉర్దూ వాక్యనిర్మాణంను, అరబి వాక్య నిర్మాణంను గూర్చి అంతగా శ్రద్ధ చూపినట్లు కనిపించదు. కాని ఇందులో అట్టి జాగ్రతలు తీసుకోవడమైనది. "

సాధారణముగా చూసిన లేదా ప్రత్యేకముగా చూసిన కూడ వారి నోట్స్‌లో కూడ వారురజి ఈ వాక్యనిర్మాణం పట్ల శ్రద్ధ చూపినట్లుగా మనకు కనిపిస్తుంది. " ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం. అతడు ఇంత తక్కువ సమయంలో ఇంత గొప్ప పనిని పూర్తిచేయు భాగ్యాన్ని కల్పించాడు. " మరల ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా ఈ ముసలివాడితో, బలహీనుడితో చాలా బలవంతులు చేయలేని గొప్ప పనిని చేయించాడు. " మరల ఇలా తెలిపారు. "గత 1300ల సంవత్సరాల కాలంలో చాలా బలం గల యువకులు గడిచారు. కాని అల్లాహ్ తాలా నాకు ఏ పనినైతే చేయు భాగ్యాన్ని కల్పించాడో వారిలో ఏ ఒక్కరికి ఆ భాగ్యాన్ని కల్పించలేదు. వాస్తవానికి ఇది అల్లాహ్ కార్యము. అతడు కోరినవారితో చేయించుకుంటాడు. "

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 19, పుట 525-526)

మరొక చోట వారు రజి ఇలా తెలిపారు. "అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన .......... ఖుర్‌ఆన్ షరీఫ్ అనువాదం పూర్తిగావించబడింది. అనగా అల్ హందులిల్లాహ్ నుండి వన్నాస్ వరకు. తఫ్సీరే సఘీరును మరియు తఫ్సీరే కబీర్‌ను పోటిగా పరిశీలించినచో తఫ్సీరే కబీర్‌లో పర్కొలేని ఎన్నో అంశాలను సంక్షిప్తముగా తఫ్సీరే సఘీరులో పేర్కొన్నట్లుగా మనకు తెలుస్తుంది. "

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 19, పుట 530)

ఆ తరువాత ఖుర్ఆన్ ఆంగ్ల విశ్లేషణపు వంటి గొప్ప కార్యము పూర్తిగావించ బడింది. దీనినే మనం పై వాల్యూమ్ కామేంట్రి అని పిలుస్తాము. ఈ విశ్లేషణ ప్రారంభంలో హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి పెన్నుతో లిఖించిన ఒక గొప్ప విజ్ఞాన వంతమైన తొలిపలుకు కూడ గలదు. అందులో ఇతర దైవ గ్రంథాలు ఉన్నప్పటికి ఖుర్ఆన్ మజీద్ యొక్క అవశ్యకత మరియు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితం, ఖుర్ఆన్‌ను ఏకీకృతం చేయడం, ఖుర్ఆన్ కరీం బోధనలను గూర్చి పూర్తిగా ఒక నూతన ఒరవడిలో, మనస్సును హత్తుకునేలా లిఖించారు. హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ పీఠిక చివరిలో కృతజ్ఞతలు మరియు అభినందనలు అనే శీర్షికను కూడ లిఖించారు. అందులో ఇలా వ్రాసారు. నేను ఈ పీఠిక చివరిలో మౌల్వీ షేర్ అలీ గారి అసాధారణమైన సేవలను అభినందిస్తున్నాను. వారు ఆరోగ్యం సరిగా లేకున్నకూడ ఖుర్ఆన్ కరీంను ఆంగ్ల అనువాదం చేశారు. అదే విధముగ ఆ మలిక్ గులాం ఫరీద్ గారు, కీ॥శే॥ఖాన్ బహాదుర్ చౌధ్రీ అబుల్ హాషిం ఖాన్ గారు మరియు మిర్జా బషీర్ అహ్మద్ గారులు కూడ కృతజ్ఞతలు. వీరందరు అనువాదంలో నా ఉపన్యాసాలు, రచనలు, శిక్షణ తరగతుల సారంశాలను తయారు చేసి విశ్లేషణల నోట్‌గా పొందుపర్చినారు. మరల వారు రజి ఇందులో ఈ విధముగా కూడ వ్రాసారు. నేను మరొక విషయాన్ని కూడ ప్రస్తావించదలిచాను. హ్జ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి గారి శిష్యుడిని అయినందున, నేను వారి నుండి నేర్చుకున్నందున వారి ఎన్నో వ్యాసాలు నావిశ్లేషణలలో తప్పకుండా ప్రస్తావనకు వచ్చాయి. అందుకే ఈ విశ్లేషణలో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్లేషణ, హ్జ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి విశ్లేషణ, నేను వ్రాసిన విశ్లేషణ కూడపొందుపర్చబడ్డాయి. నిజానికి అల్లాహ్ తాలా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు ప్రత్యేకమైన ఆత్మను అనుగ్రహిస్తూ ఈ విద్యలను అందించినందున నేటి కాలంలో ఈ విద్యయే తప్పనిసరి కావున ఈ విశ్లేషణ చాలా మంది వ్యాధిగ్రస్తులకు స్వస్థతను చేకూర్చుతుందని నేను విశ్వసించుతున్నాను.

అనేక మంది అంధులు ఈ విశ్లేషణల ద్వారా దృష్టిని పొందగలరు. చెవిటి వారు వినికిడిని పొందగలరు. మూగవారు మాట్లాడగలరు, కుంటివారు, వైక్యలం గలవారు నడిచెదరు. అల్లాహ్ తాలా దేవదూతలు ఈ ఆంశంలో శుభములను కల్గించుగాకా!. ఏ లక్ష్యము కొరకు దీనిని ప్రచురించడం జరుగుతుందో ఆ లక్ష్యమును తప్పకుండ పూర్తి చేస్తుందని నమ్ముతున్నాను. అల్లాహుమ్మ ఆమీన్. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 507-508)

నేటి వరకు ఈ విశ్లేషణలను చదివిన వారందరు అన్యులైనను, క్రైస్తవులైనను చాలా ప్రశంసించారు.

ప్రముఖ రచయిత, పరిశోధకులు, పండితులు, మాస పత్రికకు సంపాదకులు, అహ్మదియేతరుడైన అల్లామా నియాజ్ ఫతహ్‌పూరి తఫ్సీరే కబీర్‌ను అధ్యాయణం చేసి హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజికు ఒక లేఖ వ్రాసారు. "ప్రస్తుతం తఫ్సీరే కబీర్ యొక్క 3వ సంపుటిని నేను చదువుతున్నాను. నేను చాలా సూక్ష్మదృష్టితో చదువుచున్నాను. ఖుర్ఆన్‌ను పారయణం చేయాలనే ఒక క్రొత్త ఆకాంక్షను , ఆలోచనను మీరు పుట్టించారు. ఈ విశ్లేషణ తన ప్రత్యేకత వలన పూర్తిగా నూతన ఒరవడిని కల్గియున్నది. ఇందులో విజ్ఞానం, వివేకంలను చాలా గొప్పగా సమాపాల్లలో చూపించారు. మీ విజ్ఞాన సామర్థ్యం, మీ విశాల దృక్పథపు దృష్టి, మీ అసాధరణమైన చింతన, ఆలోచన, మీ వర్ణనలోని ఒక్కొక్క అక్షరం ప్రత్యేకతను కల్గియున్నది. ఇంత కాలం నేను ఎందుకు అజ్ఞానంలో ఉన్నాను అని నాకు బాధ కల్గుతుంది. " ఇతడు చాలా గొప్ప విద్యావంతుడు. మేధావి. అతడే ఈ విషయాన్ని తెల్పుచున్నాడు. మరల ఇలా వ్రాసాడు. "నిన్న హూద్ అధ్యాయపు విశ్లేషణను చదివాను. హ్జ్రత్ లూథ్ పై గల మీ ఆలోచనలను అర్థం చేసుకోగ నా మనస్సు చలించింది. కావున ఉత్సాహంతో నేను ఈ లేఖను తప్పకుండా వ్రాయగల్గుతున్నాను. మీరు హావులాయి బనాతి (హూద్ :78)ను విశ్లేషిస్తూ విశ్లేషకులకు భిన్నముగా ఒక క్రొత్త విషయాన్ని ప్రస్తావించారు. అందుకు మిమ్ములను అభినందించు స్థోమత నాకు లేదు. "

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 8, పుట 157-158)

మరొక లేఖలో ఈ విధముగా వ్రాసారు. " రాత్రివేళ క్రమం తప్పకుండా తఫ్సీర్‌ను చదువుతాను. ... నా దృష్టిలో ఉర్దూలో ఇది మొదటి విశ్లేషణ. ఒక విద్యావంతుడిని కూడ చాలా మంచిగా సంతృప్తి పరుస్తుంది. "మరల ఇలా వ్రాసాడు. " ఈ విశ్లేషణల ద్వారా మీ శత్రువులు కూడ మిమ్ములను తిరస్కరించలేనంతగా మీరు ఇస్లాంకు చాలా గొప్పగా సేవలందించారు. వ జాలిక ఫజ్‌లుల్లాహి యూతీహి మన్‌య్యషాఉ" (తఫ్సీరే కబీర్ సంపుటి 7, పరిచయ పుట)

మరల సేట్ ముహమ్మద్ ఆజం హైదరబాది గారు వీరు అహ్మదీయులు ఇలా వ్రాసారు. " ఉపఖండంలోని భారతదేశము మరియు పాకిస్తాన్‌లలో చాల ప్రాముఖ్యతను కల్గియున్న నవాబ్ బహాదూర్ యార్ జంగ్ (వీరికి సేట్ గారికి చాలా మంచి స్నేహ బంధం ఉండేది, ) " ఈ బహాదూర్ జంగ్ అహ్మదీయులు కాదు. వారితో వీరికి మంచి స్నేహ బంధం ఉండేది. " సేట్ గారు ఇలా వ్రాసారు. నవాబ్ బహాదూర్ యార్ జంగ్ నాతో ఉన్న స్నేహం వలన తఫ్సీరే కబీర్‌ను గూర్చి పదే పదే చర్చించేవారు. దాని వైభవాన్ని ఎల్లప్పుడు అంగీకరించేవారు. అందులో పేర్కొనబడిన విజ్ఞాన, వివేకముల నుండి వారు చాలా ప్రయోజనాన్ని పొందారని కూడ తెలిపారు. "

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 8, పుట158)

మరల గౌ॥ అఖ్తర్ ఉరోన్వీ ఎం.ఏ గారుపట్నా యూనివర్సిటికి చెందిన ఉర్దూ శాఖాధిపతి తన ఘటనను ఈ విధముగా వ్రాసారు. " నేను ఒకదాని తరువాత మరొకటిగా హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి తఫ్సీరే కబీర్ సంపుటిలను పాట్నా కాలేజ్‌లో ఫారిసి మాజి శాఖాధిపతి, ప్రస్తుతం పట్నా షబీనా కాలేజ్‌కి ప్రిన్సిఫల్‌గా సేవలందిస్తున్న ప్రొఫేసర్ అబ్దుల్ మన్నాను బెదల్ గారికి అందించాను. వారు ఆ సంపుటిలను చదివి ఎంతో ప్రభావితులైనారు. ఆపై వారు ఆ తఫ్సీరే కబీర్ సంపుటిలను పట్నాలోని శంషుల్ హుదా అరబియా మదర్సా ప్రాధాన మౌల్వీగారికి చదవడం కోసం ఇచ్చారు. అంతేగాకా ఒకరోజు వారు చాలా మంది మౌల్వీలను పిలిపించి తమ తమ అభిప్రాయాలను వెల్లడించాలని కోరినారు. ఒక వ్యక్తి ఇలాంటి తఫ్సీర్ ఫారసీ తఫ్సీర్‌లలో ఎక్కడ కనిపించదు అని అన్నారు. ప్రొఫేసర్ అబ్దుల్ మన్నాన్ గారు అరబి విశ్లేషణలలో ఇలాంటి విశ్లేషణలు ఉన్నాయా? అని అడిగారు. అందుకు మౌల్వీలు అందరు మౌనం వహించారు. కొంత సమయం తరువాత వారిలో ఒకరు పట్నాలో అరబి తఫ్సీర్‌లు అన్నియు అందుబాటులో లేవు. ఈజిప్ట్ మరియు సిరియాలో ఉన్నటు వంటి అన్ని విశ్లేషణలను చదివిన తరువాతనే ఒక సరైన అభిప్రాయానికి రాగలము అని అన్నారు. అందుకు ప్రొఫేసర్ గారు పురాతన అరబి విశ్లేషణ సంపుటిల పేర్లను ప్రస్తావించడం ప్రారంభించారు. ఆపై ఇలా అన్నారు.

మిర్జా మహ్మూద్ గారి విశ్లేషణ చాలా అద్భుతమైన విశ్లేషణ. ఇది ఏ భాషలో కూడ దొరకదు. కాకపోతే మీరు ఈజిప్ట్ మరియు సిరియాల నుండి క్రొత్త విశ్లేషణల సంపుటిలను తెప్పించి కూడ చూడవచ్చును. ఆ తరువాత కొన్ని నెలల తరువాత ఈ ఆంశంను గూర్చి మాట్లాడండి. అరబి, ఫారసి పండితులు " అక్కడ కూర్చున్నవారు " విగ్రహాలుగా కూర్చిండిపోయారు."

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 8, పుట 158-159)

అనేక మంది పుస్తక రచయితలు, సిద్ఖే జదీద్ లఖ్నో పత్రిక సంపాదకుడు మౌలాన అబ్దుల్ మాజిద్ దరియాబాద్ హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మృతి చెందిన తరువాత ఇలా వ్రాసారు. " కరాచిలోని పత్రిక అహ్మదియ్య జమాఅత్ (ఖాదియాని) ఇమాం మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ గారు నవంబర్ 8వ తేదిన రబ్వాలో మృతి చెందిన వార్తను ప్రచురించింది. " ఇలా తెలిపారు. " ఇతరుల సిద్ధాంతం వారివలే ఉన్నప్పటికి ఖుర్ఆన్ బోధనలను మరియు ఖుర్ఆన్‌ను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయడం, మరియు ఇస్లాం యొక్క ప్రచారాన్ని అందరికి చేరవేయుటకు వారు చేసిన ప్రయత్నాలు, వారి చూపిన ధైర్యము, పట్టుదల వంటివాటిని తమ జీవితపు చివరి క్షణాల వరకు కొనసాగించారు. అల్లాహ్ తాలా వాటి ప్రతిఫలమును వారికి అందించును గాకా!. వారి సేవల ఫలముగా వారిపట్ల వారి చిన్న చిన్న పొరపాట్లును మన్నించుగాకా!. విజ్ఞాన పరంగా వారు ఖుర్ఆన్ వాస్తవాలను, నూతన ఆంశాలను అనువాదిస్తూ, ఎంతో స్పష్టముగా విశ్లేషించారు. ఇందుకు కూడ వారికి ఉన్నత స్థాయిని కల్పించుగాకా! " (సిద్ఖే జదీద్ లఖ్నో, సంపుటి 15, సంఖ్య 51. నవంబర్ 18 1965. అల్ ఫజల్ రబ్వా 22 మార్చి 1966, పుట 8)

ఆ తరువాత ప్రముఖ ఎహ్‌రారి నాయకుడు మౌల్వీ జఫర్ అలీ సాహెబ్ తమ పుస్తకం " ఒక భయంకరమైన కుట్ర" లో ఈ విధముగా వ్రాసాడు. " మౌల్వీ (జఫర్ అలీ ఖాన్) .. ఇలా తెలిపాడు. ..... అహ్మదియ్యలను వ్యతిరేకించు పేరుతో ఎహ్‌రారీలు చాలా వరకు జమ చేసుకున్నారు. అహ్మదియ్యల వ్యతిరేకతను ఎహ్‌రారీలుసంపాదన మార్గంగా మార్చుకున్నారు. " పైసలను జమా చేయడం కోసం వాడుకున్నారు. మరల ఇలా వ్రాసాడు. " ఖాదియానియత్‌ను అడ్డం పెట్టుకొని పేద మునల్మానులచెమటను, రక్తాన్ని దారపోసి సంపాదించిన డబ్బును దోచుకుంటున్నారు. ఎవరైనా ఈ ఎహ్‌రారీలను ఈ విధముగా అడిగినచో

బాగుంటుంది. మీరు ముసల్మానులను ఏ విధముగా ఉద్దరించారు? చెప్పండి. మీరు ఏ ఇస్లాం సేవను నిర్వహించారు. మీరు పొరపాటునైన ఇస్లాం ప్రచారంను చేశారా?. " మరల ఇలా తెలిపాడు. "ఎహ్రారిలారా! శ్రద్ధగా వినండి! " 'స్వయముగా ఇతడు కూడ ఎహ్రారీయే) " ఎహ్రారీలారా! మీరు శ్రద్ధగా వినండి! మీ సేవకులు ప్రళయ దినం వరకు మిర్జా మహ్మూద్‌ను ఎన్నడు కూడ ఎదుర్కొనలేరు. మిర్జా మహ్మూద్ వద్ద ఖుర్ఆన్ విజ్ఞానం గలదు. మీ వద్ద ఏమి ఉన్నది? మట్టి తప్ప. మీలో ఎవరైన ఖుర్ఆన్‌ను అక్షర రూపంలో చదువువారు ఎవరైన ఉన్నారా?.. మీరు కలలో కూడ ఎన్నడు ఖుర్ఆన్‌ను చదవలేదు. మీకే ఏమి తెలియదు, మీరు ప్రజలకు ఏమి నేర్పుతారు. మిర్జా మహ్మూద్‌ను మీ దేవదూతలు కూడ వ్యతిరేకించవు. మిర్జా మహ్మూద్ వద్ద ఒక సమాజం ఉన్నది. వారి ఒక్క సైగతో తమ ధన, మాన, ప్రాణలను వారి పాదల చెంత అర్పించుటకు సిద్ధముగా ఉన్నది. మీ వద్ద ఏమి ఉన్నది?. తిట్లు, కొట్లాటలు తప్ప. మీ ద్రోహానికి చింతిస్తున్నాము." మరల ఇలా వ్రాసారు. " మిర్జా మహ్మూద్ వద్ద ముబల్లిఘ్‌లు ఉన్నారు. అనేక మంది మేధమ ఉన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలలో వారు తమ పతాకంను ఎగరవేశారు. .. నేను సత్యం పలుకుటలో వెనుకడగు వేయను. నేను ఖచ్చితముగా చెబుతున్నాను. ఒకవేళ మీరు మిర్జా మహ్మూద్‌ను వ్యతిరేకించదలచినచో ముందుగా మీరు ఖుర్ఆన్‌ను ఏర్పుకోండి. ముబల్లిఘ్‌లను సిద్ధం చేయండి. అరబి మదర్సాలను కొనసాగించండి. .. ఒకవేళ వ్యతిరేకించదలచినచో ముందుగా ముబల్లిఘ్‌లను సిద్దం చేయండి. వివిధ దేశాలలో వారికి వ్యతిరేకముగా ప్రచార కర్యాక్రమాలను చేపట్టండి. అంతేగాని మిర్జా అనుచరులను దూషించడం, దూషింపజేయడం ఇదెక్కడి ఇస్లాం ప్రచారం అనబడును?. ఇలా చేసినచో ఇస్లాం మట్టిని చెడగొట్టినట్లు అవుతుంది. "

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 6, పుట 513)

మరల అమర్ ఉజాల పత్రిక 30 మే 1966నాటి ప్రచురణలో తఫ్సీరే సఘీర్‌ను గూర్చి ఈ విధముగా వ్రాసింది. "ఖుర్ఆన్ కరీం ప్రపంచ ప్రజలందరికి మార్గదర్శనము మరియు మార్గసూచికమునకు పునాది మరియు చెలిమ వంటింది. అనాది నుండి ప్రళయ దినం వరకు ఈ స్పష్టమైన గ్రంథము మానవులందరికి ధార్మిక మరియు ప్రాపంచిక వ్యవహారాలలో న్యాయబద్ధమైన మార్గమును చూపిస్తుంది. దారి తప్పినవారికి సన్మార్గమును చూపిస్తుంది. " బహుశా నేటి ఉలమాలు ఈ విషయాన్ని గ్రహించినచో ఎంత బాగుండును. " ఖుర్ఆన్ మజీద్ ఒక సంపూర్ణ జీవనాధరం. " మరల ఇలా వ్రాసాడు. "ఖుర్ఆన్ కరీం ఒక సంపూర్ణ జీవనాధారం. జీవితానికి చెందిన ప్రతి శాఖ, ప్రతి కోణ, ప్రతి స్థానం కూడ ఖుర్ఆన్‌తో సహాయంను తీసుకొనుటకు అనుకూలంగా ఉన్నది. కాని ఇందుకోసం ఖుర్ఆను ఆభావాన్ని అర్థం చేసుకోవడం తప్పనిసరి. ఖుర్ఆన్ లో పటిష్టమైన దైవాదేశముల భావాలను వ్యాప్తి చేయనంత వరకు మార్గదర్శనం, మార్గసూచిక ఎలా ప్రారంభమవుతాయి. " ఖుర్ఆన్ అర్థం చేసుకోవడం తప్పనిసరి. అప్పుడే అందులో ఏమి ఉన్నది అనేది తెలుస్తుంది. " ఈ అవసరాన్ని దృష్టియందుంచుకొనియే ఖుర్ఆన్ అర్థాలను విశ్లేషించూ, విడమర్చు పరంపర కొనసాగుతుంది. ఖుర్ఆన్ అవతరణ నాటి నుండి నేటి వరకు మరియు ప్రళయ దినం వరకు ఈ పరంపర కొనసాగుతూనే ఉంటుంది. ఎవరైతే ఖుర్ఆన్ భావాలను అందరికి చేరవేయుటలో భాగస్వాములైనరో ఖచ్చితముగా వారు కృతజ్ఞతలకు అర్హులు. " వారికి కృతజ్ఞతలు తెలియజేయాలి. " విశ్లేషకులు తమ తమ కాలంలో ఖుర్ఆన్ బోధనలను అందరికి చేరవేయు లక్ష్యముతో పని చేశారు. కావున వారు కూడ కృతజ్ఞతలకు అర్హులైనారు. ఆ విధముగా ఖుర్ఆన్ విశ్లేషణల పరంపర క్రమబద్ధముగా ఒక రూపాన్ని ఎంచుకున్నది. అర్థాలను, భావాలను వ్యాపింపజేయు క్రమంలో ఒక పటిష్టమైన సాంప్రదాయాన్ని స్థిరపర్చింది. అల్ హందులిల్లాహ్. ఈ పరంపర నేటికి కొనసాగుతుంది. ఇక ముందు కూడ కొనసాగును. " మరల తఫ్సీరే సఘీర్‌ను గూర్చి ఇలా వ్రాసారు. " ఇప్పుడు తఫ్సీరే సఘీర్ మన ముందు ఉన్నది. ఈ విశ్లేషణను అహ్మదియ్య జమాఅతు ఆధ్యాత్మిక నాయకులు అల్ హాజ్ మిర్జా బషీరొద్దిన్ మహ్మూద్ అహ్మద్ గారి ఆకాంక్ష మరియు ప్రయత్నంల ఫలితము. ఖుర్ఆన్ అరబి సూక్తులకు సమానం ఉర్దూ అనువాదం చేశారు. అనేక చోట్ల ఆయా సూక్తులను విడమర్చి చెప్పడానికి నోట్స్‌ను వ్రాసారు. అనువాదం మరియు విశ్లేషణల పరంపర చాలా సులువుగా, తేలికగా ఉన్నది."

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 19, పుట 541-542)

ఆ తరువాత మరల ఖందీల్ వార పత్రిక 19 జూన్ 1966లో ఈ విధముగా ప్రచురించింది. " అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం లాహోర్ మరియు తాజ్ కంపెని లిమిటెడ్ వారిని గూర్చి ఖుర్ఆన్ హకీంను ప్రచురించి పంపిణి చేయు ఉత్సాహవంతులుగా పేర్కొనడం జరుగుతుంది. వారు అభినందించుటకు అర్హులు. " మరల తఫ్సీరే సఘీర్‌ను గూర్చి ఇలా వ్రాసారు. " తఫ్సీరే సఘీర్ ప్రచురణ ద్వారా ఈ లక్ష్యసాధనలో మరొకరు చేరినట్లు అయ్యింది. తఫ్సీరే సఘీర్‌లో అనువాదం, విశ్లేషణను అహ్మదియ్య జమాఅత్ ఇమాం మిర్జా బషీరొద్దిన్ మహ్మూద్ అహ్మద్ గారు చేశారు. అనువాదం మరియు విశ్లేషణలు సాధారణ భాషలో ఉన్నాయి. తద్వారా ప్రతి విజ్ఞాన వంతుడు దీనిని నుండి ప్రయోజనాన్ని పొందగలడు. అనువాదం మరియు విశ్లేషణలలో గత పూర్వపు విశ్లేషకుల విశ్లేషణలను కూడ దృష్టియందుంచుకోవడం జరిగింది. " మరల ఇలా తెలిపారు. "ఖుర్ఆన్ మజీద్‌ను ఇంత గొప్పగా ప్రచురించి పంచిపెట్టడం కూడ చాలా గొప్ప ఇస్లాం యొక్క సేవగా భావించబడుతుంది. "

(అల్ ఫజల్ 23 జూన్ 1966, పుట 5)

నేటి పాకిస్తాన్ ఉలమాలు మాత్రం " అట్టి ఖుర్ఆన్‌లో మార్పులు చేర్పులు జరిగాయి అందుకే మేము దానిని రద్దుచేస్తున్నాము అని అంటున్నారు. తఫ్సీరే సఘీర్‌ను పాకిస్తాన్‌లో రద్దు చేశారు. అట్టి ఖుర్ఆన్ గ్రంథాన్ని ఎవరు కూడ తమ ఇళ్ళలో దాచుకోరాదు. వారికి చెందిన న్యాయబద్దులు, పూర్వపు ప్రజలు ఇలాంటి ఖుర్ఆన్ మరెక్కడ లేదు అని, చాలా ప్రశంసించదగిన గ్రంథమని, దీని ద్వారా ప్రజలు చాలా నేర్చుకోవచ్చునని కొనియాడుతుంటారు.

అల్లాహ్ తాలా నేటి కాలపు ఉలమాలకు కూడ న్యాయబద్ధముగా వ్యవహరించు భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

మరల ఆంగ్లఖుర్ఆన్ అనువాదం ధార్మిక, ప్రాపంచిక మేధావులైన యురోపియన్, అమెరికన్‌లను కూడ చాలా ప్రభావితం చేసింది. వారు కూడ దీనిని గూర్చిచాలా గొప్ప ప్రశంసించారు.

ఉదా॥ ఏ జే ఆర్బరీ ఒక ప్రముఖ స్కాలర్ ఇలా వ్రాసాడు: " ఖుర్ఆన్ షరీఫ్ యొక్క ఈ నూతన అనువాదం మరియు విశ్లేషణ చాలా గొప్ప కార్యమును తలపిస్తున్నది. ప్రస్తుతం ఉన్నటు వంటి సంపుటి ఈ కార్యచరణకు ప్రథమ మెట్లుగా ఉన్నది. " వారికి మొదటి సంపుటి ఒక్కటే లభించినది. మరల ఇలా తెలిపారు. " బహుశా 15 సంవత్సరాల కాలం గడిచిపోయి ఉండవచ్చును. అహ్మదియ్య జమాఅత్ ఖాదియాన్ లోని విజ్ఞానవంతులైన పండితులు ఇంత గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యము హజ్రత్ అఖ్దస్ మిర్జా బషీరొద్దిన్ మహ్మూద్ అహ్మద్ గారి నేతృత్వంలో ఈ కార్యము కొనసాగింది. ఈ కార్యమును చాలా గొప్ప ఘనకార్యముగా చెప్పుకోవచ్చును. అనగా ఖుర్ఆన్ షరీఫ్ యొక్క అరబి సూక్తులతో పాటు విడి విడిగా ఎంతో స్పష్టముగా సరైన భాష పరిజ్ఞానంతో ఆంగ్ల అనువాదం చేసి ప్రచురించడమైనది. సూక్తుల అనువాదంతో పాటుగా కొద్ది మేర విశ్లేషణలు. " మరల ఇలా తెలిపారు. " ప్రారంభములో చాలా పెద్ద పీఠిక గలదు. దానిని స్వయముగా హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ గారే లిఖించారు. " ఆ తరువాత వారు ఆ పీఠికలోని ఆంశాలను గూర్చి ప్రస్తావించారు. మరల ఇలా తెలిపాడు. " ఒకవేళ మనం ఈ కార్యమును ఇస్లాం యొక్క పరిశోధనల విజ్ఞాన అద్భుత కార్యముగా చెప్పుకున్నను ఇందులో ఎలాంటి అభ్యంతరం ఉండదు. " విజ్ఞాన ఆసక్తి కల్గిన పరిశోధనల ఒక గొప్ప జ్ఞాపకార్థంగా చెప్పుకోవచ్చును. " దీనిని తయారు చేయు ప్రతీ క్రమంలో ఆమోధయోగ్యమైన గ్రంథాలు మరియు విశ్లేషణలు, నిఘంటువులను, చారిత్రాత్మక గ్రంథాల నుండి ప్రయోజనంను పొందడం జరిగింది. ఈ పుస్తకాల పేర్ల లీస్టు పాఠకులను చాలా ప్రభావితం చేస్తుంది. దీని ద్వార తెలియునదేమనగా ఈ అనువాదం, విశ్లేషణలను రూపొందించువారు కేవలం ప్రముఖ అరబి విశ్లేషణలను అధ్యాయణం చేయడమే గాకుండావాటితో పాటు యూరోపియన్ విమర్శకులు చేసిన హెచ్చరికలను కూడ దృష్టియందుంచుకున్నారు. ఒకవేళ కేవలం అనువాదంపై దృష్టి సారించినచో ఆంగ్ల అనువాదం తప్పులు లేకుండా ఉన్నదని, చాలా గొప్పగా ఉన్నదని చెప్పవచ్చును. " మరల " ముస్లిమేతర ఆరోపకుల ఖండనలు కూడ ఇందులో పొందుపర్చడం జరిగింది. ఇతర మతాలను అవసరానికి తగినట్లుగా


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

హెచ్చరించడం, ముస్లిమేతర పాఠకులకు ఇందులోని అనేక భాగాలు ఒకవైపు మరియు ఆరోపణల పర్వంగా ఉన్నట్లు కనిపిస్తుంది. కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఈ భాగాలను కూడ ఎంతో స్వచ్ఛతతో లిఖించడం జరిగింది. ఎంతో శ్రద్ధతో చదువుటకు అనుగుణముగా ఉన్నాయి. వీటి ద్వార తెలియునదేమనగా నిష్టాపరులు మరియు విజ్ఞాన వేత్తలైన ముసల్మానులు ఇతర మతాల వారి ఆచార వ్యవహారాలపై ఆరోపణలు చేసినచో వారు ఎందుకు చేశారు అనే విషయం కూడ స్పష్టముగా తెలుస్తుంది. ”

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 10, పుట 672-673)

మరల డాక్టర్ చార్లీస్ ఎస్ బ్రెడన్ చారిత్రక మరియు మతాల ధార్మిక గ్రంథాల శాఖాధిపతి నార్తు వేస్ట్రెన్ యూనివర్సిటిఏవేస్టన్ అమెరికా ఇలా వ్రాసాడు. “ పుస్తక ప్రచురణ చాలా గొప్పగా ఉన్నది. టైపు కూడ చాలా గొప్పగా ఉన్నది. సులువుగా చదువ వచ్చును. ఆంగ్లేయ భాష పరంగా చూసినచో ఇస్లామీయ లిటరేచర్‌లో ఇదొక అమోగమైన పుస్తకముగా చెప్పుకోవచ్చును. ఇందుకు ప్రపంచం అహ్మదియ్య జమాఅత్‌కు చాలా ఋణపడి ఉన్నది. ” (తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 10, పుట 674)

మరల మరొక ప్రముఖ క్రైస్తవ పత్రిక అన్నసర్‌లో ఇలా ప్రచురించబడింది. “ అహ్మదియ్య జమాఅత్ అమెరికా మరియు యూరప్ ఖండాలలో ఇస్లాంను వ్యాపింపజేయు కార్యమును చాలా గొప్పగా చెపట్టుచున్నది. ఈ కార్యము నిరంతరం ముబల్లిఘ్‌లను పంపించడం ద్వారా, అనేక పుస్తకాలను, ప్రకటనలను ప్రచురించి పంచిపెట్టుతూ వీటి ద్వారా ఇస్లాం వైభవాన్ని మరియు హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను చాటి చెబుతున్నారు. ఖుర్‌ఆన్ కరీం యొక్క ఆంగ్ల అనువాదంను చూసి మేము చాలా సంతోషించాము. ఈ అనువాదం హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి పర్యవేక్షణలో జరిగింది. ఖుర్‌ఆన్ మజీద్ అనువాదం ఆకర్షణీయముగా, పాఠకులకు కన్నుల పండుగా ఉన్నది. ఈ అనువాదం చాలా గొప్ప ఆలోచనలను కల్గిస్తున్నది. ఖుర్‌ఆన్ సూక్తులు ఒకవైపు లిఖించబడ్డాయి. ఆయా సూక్తులకు పూర్తి భిన్నదిశలో వాటి అనువాదంను పొందుపర్చడం జరిగింది. ఆ తరువాత కొద్ది మేరకు విశ్లేషణలు కూడ చేయబడ్డాయి. పారాయణం చేయువారు ఆయా విశ్లేషణలలో అన్యారాధకులైన మరియు యురోపియన్‌ల అసూయతో కూడిన ఆరోపణలకు సమాధానాలు కూడ ఉన్నాయి. అహ్మదియ్యజమాఅత్ ఇమాం హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారు ఈ అనువాదంతో పాటు హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రపై ఒక రచన చేయడం చాలా గొప్ప విషయం. ఈ అనువాదం, ఆ చారిత్రక గ్రంథం రెండు అమోగమైనవే.”

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 9, పుట 675-676)

మొత్తానికి తఫ్సీరే కబీర్, తఫ్సీరే సఘీర్, ఫైవ్వాల్యూమ్ కామెంట్రిలను గూర్చి చర్చిండం జరిగింది. ఇప్పుడు నేను కొన్ని ఉపన్యాసాలను గూర్చి ఇతరుల అభిప్రాయాలను తెల్పుతాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక విజ్ఞాన సంపదను తమ ఉపన్యాసాల రూపంలో కూడ మన ముందు ప్రవేశపెట్టారు. వాటిని అన్యులు కూడ ప్రశంసించారు. వాటిని ఏ దృష్టితో చూశారు అనే అంశాన్ని నేను ఇప్పుడు ప్రస్తావించుతాను. వారు రజి నిజామే నౌ అనే ఒక పుస్తకాన్ని రచించారు. దీనిని వారు రజి ఇతరుల ముందు ప్రవేశ పెట్టారు. ఆ పుస్తకాన్ని చర్చిస్తూ ఈజిప్టుకు చెందిన ప్రముఖ విజ్ఞానవేత్త మరియు ఉపాధ్యాయుడు అబ్బాస్ మహ్మూదుల్ అఖాద్ గారు ఈ గొప్ప లెక్చర్ యొక్క ఆంగ్ల అనువాదం ప్రచురణను గూర్చి ఈజిప్ట్‌కు చెందిన అర్రిసాలతు అనే సంచికలో ఈ విధముగా వ్రాసారు.” ఇలా వ్రాసారు. “ఈ లెక్చర్‌ను చదవడం వలన ఈ గొప్ప ప్రసంగీకులు (హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్) ప్రపంచవ్యాప్త వ్యవస్థను పేదవారు, నిస్సహాయుల కష్టాలను దూరం చేయడం కోసం రూపొందిచారని స్పష్టముగా తెలుస్తున్నది. ఇతర పదాలలో చెప్పదలచినచో ప్రపంచ జాతులు దాచుకున్న ధనమును సామాన్య ప్రజలలో సమానంగా పంచిపెట్టడం. నిస్సందేహముగా వారు (లెక్చరర్ గారు) మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ గారికి ఏయే వ్యవస్థలు సాధారణ ప్రజల కష్టాలను దు:ఖాలను దూరం చేయడానికి ప్రయత్నించిన ఈ వ్యవస్థలన్నింటిని అనగా ఫీసి ఇజం, నాజి ఇజం, కమ్యూనిజం, ఇతర లౌకిక వ్యవస్థల గూర్చి పూర్తి అవగాహన ఉన్నది. ” నామ మాత్రముగా రచించలేదు. ప్రపంచంలో ఉన్నటు వంటి అన్ని ఇజాలను గూర్చి అవగాహన, పరిజ్ఞానం అన్ని ఉన్నాయి. మరల ఇలా తెలిపాడు. “ కాని దీనికి తోడుగా వారు మరొక అభిమతాన్ని కల్గియున్నారు. అది కూడ సరైన అభిమతమే. అదేమనగా ఈ సమస్యను రాజకీయ నాయకులు, పార్టిల నాయకులు, ప్రభుత్వాలు దూరం చేయలేవు. అందుకే ఈ సమస్యలను పరిష్కరించడం కోసం ఒక ఆధ్యాత్మిక శక్తిఆవశ్యకత ఏర్పడుతుంది. ఎందుకనగా మానవులతో కూడిన ప్రతి సమస్యకు నిజమైన పరిష్కారం మరియు చికిత్స మానవులందరు కలిసి మెలసి చేయాలి. అందుకే అన్నిటికన్న సంతృప్తి పర్చునట్టి విషయం ఏమిటనగా సత్కార్యములు, మానవ సేవా కార్యక్రమాలు చేయడానికి ధైర్యాన్ని ఇస్తుంది. అనగా నమ్మకంను, విశ్వాసంను మనం తక్కువ చేసి చూడలేము. ఆ తరువాత వారు భారతదేశంలో ఉన్నటు వంటి పెద్ద పెద్ద మతాలపై ప్రత్యేకించి, ప్రపంచ ఇతర మతాలపై సాధారణముగా పరిశీలన దృష్టిని కేంద్రీకరించారు. తద్వారా వాటి నుండి కూడ పరిష్కారాన్ని అన్వేషించుటకు ప్రయత్నించారు. ఈ సమస్యలను పరిష్కరించడం కోసం మరియు ప్రపంచీకులు చెడుగా భావించే అసలైన విధానాలను ప్రవేశపెట్టవచ్చును. తద్వారా నూతన వ్యవస్థను కనుగోనవచ్చును. ఇప్పుడు ఉన్నటు వంటి వ్యవస్థకు ప్రత్యన్మయముగా ప్రవేశపెట్టవచ్చును. ఎందుకనగా ఈ సమస్యకు, కష్టాలకు పరిష్కారంను చూపడం కూడ ఆయా మతాల విధి. ”

ఆ తరువాత మరల ఇలా వ్రాసాడు. “ ఆ తరువాత వారు ఆయా మతాల నుండి చాలా ఆధారాలను ప్రవేశపెట్టారు. ” ముందుగా ప్రతీ మతం తమ వద్ద ఉన్నటు వంటి తమ తమ వ్యవస్థలను ప్రవేశపెట్టాలి. కాని ఏ మతం ప్రవేశ పెట్టలేదు. మరల ఇలా వ్రాసారు. “ వారు చాలా ఆధారాలను చూపించారు. ఆయా మతాలన్నింటిలో కేవలం ఇస్లాం మతం ఒక్కటే ఇలాంటి సమస్యలను, కష్టాలను పరిష్కరించుటకు ఒక పరిష్కారాన్ని చూపించు శక్తిని కల్గియున్నదని నిరూపించారు. ఈ పరిష్కారంపై ఇంతకు ముందు పూర్వీకులు మరియు పూర్వపు ప్రజలు అందరు ఆచరించుటకు ఆమోధయోగ్యమైనది. ఇప్పుడు ఈ కాలంలో కూడ దీనిపై ఆచరించవచ్చును. ”

మరల ఇలా వ్రాసారు. “ (ఆ తరువాత మహమూదుల్ అఖ్ఖాద్ గారు, నిజామే నౌ యొక్క సారంశంను తమ భాషలో ఇచ్చారు. ) ఇలా అన్నారు. మహోన్నతుడైన లెఖ్ఖరర్ గారు మేము పైన చాలా సంక్షిప్తముగా తెల్పినట్లుగా కేవలం మతపరమైన విశ్వాసమునే గాకుండా పోటిపడడంను, వ్యత్యాసంను చూపడంను ఏ మాత్రం వదలలేదు. ” వారు చాలా పెద్ద వివరణను ఇచ్చారు. దానిని నేను చదవలేదు. మొత్తానికి ఇలా అన్నాడు. “ మొత్తానికి వారు చాలా నిగూఢ దృష్టితో, ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యమును చేపట్టారు. ఎందుకనగా వారు తెల్పినట్లుగా కేవలం ఒక విశ్వాసము ద్వారా సంస్కరణ సాధ్యమని మనం ఖచ్చితముగా చెప్పవచ్చును. వీటితో పాటు వారు ఆయా మతాలతో పోటి పడడమే గాకుండా మరియు వ్యత్యాసాలను చూపడమే గాకుండా అన్ని రకాల రాజకీయ మరియు సాంఘీక వ్యవస్థలతో కూడ పోటి పడుతూ, వ్యత్యాసాలను చూపుతూ అన్నియు ఆచరణాత్మకముగా మరియు ఆధ్యాత్మిక పరంగా తమ లక్ష్యాన్ని చేరుటలో విఫలమైనాయి అని నిరూపించారు. ( దీని తరువాత అతడు నిజామే నౌలోని కొంత భాగాన్ని సారాంశముగా పేర్కొన్నారు. ) ఆ భాగం సామాజిక మరియు రాజకీయ వ్యవస్థలను గూర్చి గలదు. మరల ఇలా తెలిపారు. “ ఒకవేళ ఈ పిలుపు యూరప్ మరియు అమెరికాకు చెందిన ఆంగ్లేయ యువతలో విస్తరింపజేసినచో లేదా భారతదేశం మరియు తూర్పు దేశాలలో విస్తరింపజేసిన కూడ తప్పకుండా ఈ లెఖ్ఖర్ తమ ప్రభావాన్ని చూపుతుంది. ”

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 9, పుట 369-370)

ఆ తరువాత ఇస్లాంలో విభేదాల ప్రారంభంను గూర్చి ఇలా వ్రాసాడు.

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహాదీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

ఇది కూడ హుజూర్ రజి గారి ఒక ప్రసంగం. ఈ ప్రసంగాన్ని మార్టన్ హిస్టోరికల్ సొసైటి యొక్క సమావేశం ఆధ్వర్యంలో ఇస్లామీయ కాలేజి లాహోర్‌లో వారు రజి ప్రసంగించారు. ఎంతో గొప్పగా, ఇస్లాం చరిత్రను గూర్చి పూర్తి అవగాహనను కల్గియుండి ఈ ప్రసంగం చేశారు. గొప్పగొప్ప చరిత్ర కారులు కూడ తమను తాము హుజూర్ రజి ముందు ఒక విద్యార్థిగానే భావించుకున్నారు. హుజూర్ రజి గారి అన్వేషణల సారాంశం ఇది. ఇక్కడ కూడ సారాంశాన్నే ప్రస్తావించుతాను. “ హజ్రత్ ఉస్మాన్ రజి మరియు ఇతర అనుచరులు అన్ని రకాల విపత్తుల నుండి పవిత్రముగానే ఉన్నారని నిరూపించబడింది. మరొక విధముగా చెప్పదలచినచో వారు చాలా ఉన్నతమైన సుగుణాలను ప్రదర్శించారు. వారి పూర్వపు సత్కార్యములు చాలా ఉన్నత స్థానమును చేరుకొని ఉన్నాయి. ” ఎవరిని కూడ మనం నిందించలేము. ఉస్మాన్ రజిగారిని కాని లేదా అనుచరులను కాని. మరల ఇలా తెలిపారు. “ అనుచరులకు హజ్రత్ ఉస్మాన్ రజి గారి ఖిలాఫత్ పట్ల ఎలా అభ్యంతరం ఉండేది కాదు. వారు తమ తుది శ్వాస వరకు విధేయతతో తమ కర్తవ్యాన్ని నెరవేర్చినారు. ” అనుచరులపై తప్పుడు ఆరోపణలు చేశారని, వారు ఎలాంటి ద్రోహానికి పాల్పడలేదని వారు రజి నిరూపించారు. “ హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజిలు లోలోపల కుట్రలు కుతంత్రాలకు పాల్పడ్డారు అనేది కూడ తప్పుడు ఆరోపణయే అని నిరూపించారు. (ఈ విషయాన్ని కూడ ఈ ప్రసంగంలో నిరూపించారు.) హజ్రత్ ఉస్మాన్ రజి పట్ల అన్సారులు అయిష్టముగా ఉండేవారు అనేది కూడ ఒక తప్పుడు ఆరోపణయే. ఎందుకనగా అన్సారులకు చెందిన గొప్ప గొప్ప నాయకులు కూడ ఈ విపత్తును దూరం చేయడానికి ప్రయత్నించడాన్ని మనం చూస్తూనే ఉన్నాము. “ మొత్తానికి ఈ ప్రసంగం పట్ల అన్యుల అభిప్రాయాలను కూడ ఇప్పుడు మీ ముందు ప్రస్తావించుతాను.

సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ ఎం.ఏ గారు ఇస్లామీయ కాలేజ్‌లో ప్రొఫేసర్‌గా పని చేసేవారు. వారు ఇలా వ్రాసారు. “ విద్యావంతుడైన తండ్రికి విద్యావంతుడైన కుమారుడు హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ మహ్మూద్ అహ్మద్ గారి పేరు ఒక్కటే వారి ప్రసంగం యొక్క గొప్పతనానికి ఒక నిదర్శనం. ” మరల ఇలా తెలిపారు. “ నాకు కూడ ఇస్లామీయ చరిత్రను గూర్చి కొంత తెలుసును. కాని ముసల్మానులైన, ముస్లిమేతరులైన చాలా తక్కువ మంది మాత్రమే హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో చెలరేగిన విభేదాల అసలు కారణాల వరకు చేరుకోగలిగారు. ఈ విపత్తుకు, ఇందు కోసం జరిగిన మొట్ట మొదటి అంతర్యుద్ధాన్నికి గల కారణాల గ్రహించడంలో సఫలీకృతులైనారు అని నేను వాగ్దానపూర్వకముగా తెల్పుచున్నాను. హజ్రత్ మిర్జా గారు కేవలం అంతర్యుద్ధాన్నికి గల కారణాలను తెలుసుకోవడమే గాకుండా , ఖిలాఫత్ ఆస్థానం చాలా కాలం వరకు కంపించుటకు గల కారణాలను కూడ ఎంతో స్పష్టముగా ఒక క్రమపద్దతిలో ఆయా ఘటలను ఆసక్తి కరముగా వివరించారు.

నాకు తెలిసినంత వరకు ఇంతటి ఆధారపూరిత అంశం ఇస్లామీయ చరిత్ర పట్ల ఆసక్తి కల్గినవారి కన్నుల ముందు నుండి ఎన్నడు వెళ్ళిపోలేదు. వాస్తవమేమనగా, హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలం యొక్క నిజమైన ఇస్లామీయ చరిత్రను ఎంతగా అధ్యాయణం చేసినట్లైతే అంతగా మనకు అందులో గుణపాఠం కనిపిస్తుంది.”

ఇస్లాం మే ఇఖ్తిలాఫాత్‌కా ఆఘాజ్, పుట తొలిపలుకు, ప్రచురణ నవంబర్ 1930)

ఆ తరువాత కూడ చాలా చర్చలు జరిగాయి. కాని వాటి అన్నింటిని ప్రస్తావించు సమయం లేదు. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఒక ప్రసంగం ఇస్లాం యొక్క ఆర్థిక వ్యవస్థను గూర్చి గలదు. ఈ ప్రసంగం లాహోర్‌లోని అహ్మదియ్య హాస్టల్‌లో ప్రసంగించడం జరిగింది. సుమారు రెండున్నర గంటల వరకు ఈ ప్రసంగం కొనసాగింది. ఈ ప్రసంగంలో అహ్మదియ్య సభ్యులే కాకుండా వేలాది మంది ముస్లింలు, ముస్లిమేతర ప్రముఖులు పాల్గొన్నారు. ”

విద్యావంతులు పాల్గొన్నారు. అహ్మదియ్యేతర ముసల్మానులు మరియు ముస్లిమేతరులు పాల్గొన్నారు. ” వీరిలో అధికులు ఉన్నత చదువులను అభ్యసించినవారు. పంజాబ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫేసర్లుగా, విద్యార్ధులుగా కొనసాగుచున్నవారు. ప్రసంగం కొనసాగుచున్న సమయంలో ప్రొఫేసర్లు , వకీల్‌లు, ఇతర విద్యావేత్తలు అందరు నోట్స్ రాసుకోసారు. ”

(అన్వారుల్ ఉలూమ్ సంపుటి 18, ఇస్లాం కా ఇఖ్తిసాది నిజాం, పరిచయ పుస్తకము, పరిచయ పుట 1)

ఇస్లాం యొక్క అర్థిక వ్యవస్థ యొక్క సారాంశమును ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. “ వ్యక్తి స్వతంత్రానికి, ప్రభుత్వ ప్రమేయపు ఒక నిర్ణయిత పరిది పేరును ఇస్లామీయ ఆర్థిక వ్యవస్థ అని చెప్పుకోవచ్చును. ” స్వేచ్ఛ ఉండాలి. పైగా ప్రభుత్వ ప్రమేయం కూడ ఉండాలి. కాని ఈ రెండు పరస్పరం కలిసి కట్టుగా ఉండాలి. పరస్పరం సహకరించుకొనునట్లు ఉండాలి. “ అనగా ఇస్లాం ప్రపంచం ముందు ఏ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టుతుందో ఆ వ్యవస్థలో కొంత మేరకు ప్రభుత్వ ప్రమేయం ఉండాలి, మరికొంత మేరకు ప్రజలకు స్వేచ్ఛను కల్పించబడాలి. ఆ ఇరువురి కలయికల పేరునే ఇస్లామీయ ఆర్థిక వ్యవస్థగా చెప్పుకోవచ్చును. వ్యక్తులకు స్వతంత్రానికి ఎందుకు కల్పించాలి అనగా తద్వారా వారు పరలోక సమాగ్రిని కూడ తమ కోసం ప్రోగు చేసుకోవచ్చును. ఆపై వారిలో సత్కార్యములో ముందుండుటకు ఇతరులతో పోటి పడవచ్చును. ” కేవలం ప్రాపంచిక పరమైన పోటియే కాదు. పరలోకం కోసం సత్కార్యములు చేయుటలో ఒకరు మరొకరితో పోటి పడవచ్చును. పుణ్యకార్యములను చేపట్టుటకు పోటి ఏర్పడవలెను. నిరంతరం కొనసాగవలెను. మరల ఇలా తెలిపారు. “ ప్రభుత్వ ప్రమేయం ఎందుకు ఉండాలనగా, ధనవంతులు తమ పేద సోదరుల ఆర్థిక స్థితిని నాశనం చేయకుండా చూడాలి. ఒకవిధముగా చెప్పదలచినచో సాధ్యమైనంత వరకు మానవ జాతిని వినాశం నుండి కాపాడుటకు ప్రభుత్వాల ప్రమేయం తప్పనిసరిగా ఉండాలి. ఇకపోతే పరలోక జీవితం కోసం సామాగ్రిని ప్రోగు చేసుకోవడం కోసం వ్యక్తులకు పూర్తి స్వేచ్ఛను కల్పించాలి. వ్యక్తుల స్వేచ్ఛకు భంగం కల్గించుటకు బదులుగా వారికి పూర్తి స్థాయిలో స్వేచ్ఛను కల్పించాలి. ఈ విధముగా ఇస్లామీయ ఆర్థిక వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛను కూడ కాపాడడం జరిగింది. తద్వారా మానవులు మానవ సేవాకార్యక్రమాలను చేపట్టి పరలోక జీవితానికి మెరుగు పర్చుకోవడం కోసం కొంత సామాగ్రిని ప్రోగు చేసుకోవచ్చును. ఇలా సత్కార్యపు పోటి తత్వం ఏర్పడి తమ మేథస్సులను ప్రగతి పథములో విస్తృత పర్చుకుంటూ ముందుకు వెళ్ళాలి. అదే విధముగా ప్రభుత్వ ప్రమేయంను కూడ ఉండాలి. తద్వారా మానవుల బలహీనతల వలన ఆర్థిక వ్యవస్థపునాదులు అన్యాయం, దౌర్జన్యంపై నిలువకూడదు. మానవజాతికి ఏ కోణంలో కూడ అడ్డుగోడగా నిలువకూడదు. ”

(ఇస్లాం కా ఇఖ్తసాది నిజాం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 35)

“ హుజూర్ అన్వర్ తమ ప్రసంగంలోని రెండవ భాగంలో కమ్యూనిజం యొక్క ఆర్థిక వ్యవస్థ యొక్క ధార్మిక, రాజకీయ, ఆలోచనలను, ఆచరణలను పూర్తి స్థాయిలో అధ్యాయణం చేశారు. కావున వాటిని గూర్చి చివరిలో బైబిల్ యొక్క గొప్ప భవిష్యవాణిని ఉర్దూ భాషలో వినిపించడం తో పాటు హజ్రత్ మసిహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి (అ) భవిష్యవాణులను గూర్చి ప్రస్తావించారు. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిగారి ఈ ప్రసంగం మేధావి వర్గంలో ఒక సునామిని సృష్టించింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ ప్రసంగం అన్ని విధాలుగా విజయవంతంను సాధించింది. ”

(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, ఇస్లాం కా ఇఖ్తసాది నిజాం యొక్క పరిచయ పుస్తకం పుట 3)

ఆ ప్రసంగాన్ని శ్రోతలు ఎంతో శ్రద్ధగా విన్నారు. అంత సమయం వారు వారి తలలపై పక్షులు కూర్చున్నట్లుగా కదలకుండా కూర్చున్నారు. ” రెండున్నర గంటలు వరుసగా ప్రసంగించారు. “ఒక ప్రొఫేసర్ ఈ ఉపన్యాసాన్ని విని ఏడ్చాడు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | “అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

కూడ. మరికొందరు కమ్యూనిజానికి చెందిన విద్యార్థులు ఆ ప్రసంగాన్ని విని ఇస్లామీయ సోషలిజం పట్ల ఆకర్షితులైనారు. ఆ విధానానే సరైనదిగా, మంచిదిగా భావించసాగారు. విశ్వవిద్యాలయపు ఆర్థికశాస్త్ర విభాగానికి చెందిన ఎం.ఏ విద్యార్థులు హుజూర్ రజి గారి ఈ ప్రసంగాన్ని ఆంగ్ల అనువాదంలో ప్రచరించి విశ్వవిద్యాలయపు ఆర్థికశాస్త్ర విభాగానికి పంపించమని వేడుకున్నారు. " ఆ కాలంలో ఆంగ్లేయుల ప్రభుత్వం ఉండేది. కావున ఎక్కువ మంది ఆంగ్లేయ ప్రొఫేసర్లు ఉండేవారు. "అంతేగాకా వారు భారతదేశం అభివృద్ది చెందుటకు , ప్రగతి సాధించుటకు ఇతర జాతుల నుండి ప్రవేశ పెట్టబడే ప్రణాళికల వలే హుజూర్ ప్రసంగించిన ఈ ఇస్లామీయ ఆర్థిక వ్యవస్థను ముసల్మానుల వైపు నుండి ఒక ప్రణాళిక ప్రవేశపెట్టగలరు అని కోరినారు. "

(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, ఇస్లాం కా ఇఖ్తిసాది నిజాం, పరిచయ పుస్తకం పుట 2-3)

ఈ ప్రసంగ కార్యక్రమానికి అధ్యక్షులుగా మిస్టర్ రామచంద్ర మచెంద్ర గారు లాహోర్ హైకోర్టు అడ్వకేట్ వహించారు. వ్రాసేవారు ఈ విధముగా కూడ వ్రాసారు. ఆ ఉత్సాహభరితమైన ప్రసంగం తరువాత సభా అధ్యక్షులు లాలా రామచంద్ర మచెంద్ర గారు ఒక సంక్షిప్త ప్రసంగం చేశారు. ఇలా అన్నారు. "నన్ను నేను చాలా అదృష్టవంతుడిగా భావించుకుంటున్నాను. నాకు ఇంత గొప్ప, విలువైన ప్రసంగాన్ని వినే భాగ్యము లభించింది. అహ్మదియ్య జమాఅత్ అభివృద్ది చెందుతున్న విషయం తెలుసుకోగా నాకు సంతోషం కల్గుతుంది. చాలా వేగవంతముగా అభివృద్ధి చెందుతుంది. మీరు ఇప్పుడు విన్నటువంటి ప్రసంగంలో చాలా విలువైన, గొప్పగొప్ప విషయాలను హుజూర్ రజి గారు మన ముందు ప్రసంగించారు. ఈ ప్రసంగం ద్వార నేను చాలా ప్రయోజనాన్ని పొందాను. బహుశా మీరు కూడ ఈ విలువైన ప్రసంగం నుండి ప్రయోజం పొందారు అని భావిస్తున్నాను. ఈ సభలో కేవలం ముసల్మానులే కాకుండా ఇతర మతాల వారు పాల్గొనడం కూడ నాకు చాలా ఆనందాన్ని కల్గిస్తుంది. "

మరల ఇలా తెలిపారు. " ఇస్లాం కేవలం తమ నిబంధనల ద్వారా ముసల్మానుల మంచి చెడులు మాత్రమే చూస్తుంది, ముస్లిమేతరులను గూర్చి ఏ మాత్రం పట్టించుకోదు అని నేను భావించడం చాలా తప్పుగా అనిపించింది. కాని నేడు హజ్రత్ ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ గారి ప్రసంగాన్ని విన్న తరువాత ఇస్లాం ధర్మము మానవ జాతి మొత్తానికి సమానమైన హక్కులను కల్పించునట్లుగా బోధిస్తుంది అని నేను విన్నందున నాకు చాలా సంతోషం కల్గుతుంది. నేను ముస్లిమేతర మిత్రులకు తెల్పునదేమనగా ఇలాంటి ఇస్లాంను గౌరవించడం, మర్యాదనివ్వడం లో మీకు ఉన్న అభ్యంతరం ఏమిటి?. మీరందరు ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో రెండున్నర గంటల పాటు హుజూర్ అన్వర్ ప్రసంగాన్ని విన్నారు. ఒకవేళ ఏ యూరోపియన్ వ్యక్తి అయినా ఈ ప్రసంగాన్ని విన్నచో భారతదేశం ఇంతగా అభివృద్ది చెందినదా? అని ఆశ్చర్యపోవును. "

మరల ఈ చర్చను గూర్చి వ్రాసేవారు ఇలా వ్రాసారు. "ప్రసంగాన్ని విన్న తరువాత అందరి నోటి నుండి ప్రశంసనీయమైన పదాలు మాత్రమే వెలువడ్డాయి. అంతేగాకా అధిక ప్రజలు " సిద్ధాంత పరంగా మేముహజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారితో భిన్నాభిప్రాయాలను కల్గియున్నాము అని మేము అంగీకరిస్తున్నాము" సిద్ధాంతాలు భిన్నముగా ఉన్నాయి. వారి సిద్ధాంతాన్ని మేము విశ్వసించము. సిద్ధాంతం వేరు అయినా కూడ మేము ఈ విషయాన్ని అంగీకరిస్తున్నాము. " కాని హుజూర్ రజి గారే భారతదేశం యొక్క గొప్ప విద్యావంతులు అనే వాస్తవాన్ని కూడ మేము తిరస్కరించడం లేదు. వాస్తవము కూడ ఇదే. ఆర్థిక వ్యవస్థను గూర్చి ఖుర్ఆన్ సూక్తులను, వాస్తవాలను బయటపెట్టారు. అంతేగాకా యూరప్‌కు చెందిన ఆర్థిక వ్యవస్థను నేటి వరకు ఎవరు కూడ ఖండించలేదు. నేటి వరకు ఎవరు కూడ ఇంత గొప్పగా ప్రస్తావించలేదు. స్వయముగా వ్యతిరేకులే ఇస్లాం యొక్క ఆర్థిక వ్యవస్థ యొక్క వైభవాన్ని అంగీకరిచారు. అంతేగాకా కమ్యూనిజానికి చెందిన ప్రజలే కమ్యూనిజం ఉన్నటు వంటి లోపాలను లెక్కించసాగారు. ఈ క్రమంలోనే హజ్రత్ మౌలానా షేర్ అలా గారు ఇలా తెలిపారు. వారు ప్రసంగం తరువాత కొంత మంది అహ్మదియ్యేతర యువకులు పరస్పరం చర్చించుకొనుచుండగా విన్నారు. "ఒకవేళ ఇంకా నీవు కమ్యూనిస్టును బలపర్చుతున్నచో నీపై దేవుని శాపం. " అదే విధముగా మరొక ప్రొఫేసర్ గారు ముందుగా చెప్పినట్లుగా ఈ ప్రసంగం విని ఏడ్చాడు కూడ.

ప్రసంగం చివరిలో అహ్మదియ్యేతర ప్రొఫేసర్లు మరియు విద్యార్థులు హుజూర్‌తో ఈ విధముగా విన్నవించుకున్నారు. సమయం తక్కువగా ఉండడం వలన హుజూర్ తమ ఉపన్యాసంలోని అన్ని కోణాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపర్చలేదు కావున మరొకసారి ఈ ప్రసంగాన్ని ప్రసంగించినచో బాగుటుంది. అప్పుడు వ్యాసంలోని అన్ని భాగాలను విడమర్చి చెప్పవచ్చును. తద్వారా ప్రజలు అల్లాహ్ తాలా హుజూర్ కు అనుగ్రహించిన ఈ విజ్ఞాన చెలిమ నుండి దాహంను తీర్చుకుంటారు. "

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 9, పుట 495 497)

ఆధ్యాత్మిక మరియు ప్రాపంచిక విద్యలతో అనుగ్రహింపబడును.

సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ ఎం.ఏ ఇస్లామీయ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ మరియు లాహోర్ ఇస్లామీయ కాలేజ్ చరిత్ర శాఖాధిపతులు వారు ఇస్లాం మరియు కమ్యూనిజం అనే శీర్షికపై సైన్‌రైజ్ పత్రికలో ఒక నోట్‌ను ప్రచురింపజేశారు. అందులోని కొంత భాగాన్ని మీ ముందు ప్రస్తావించుతాను. ఇలా వ్రాసారు. " ఇస్లాం యొక్క ఆర్థిక వ్యవస్థ మరియు కమ్యూనిజం అనే శీర్షికపై హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఇమాం జమాఅత్ అహ్మదియ్య గారి ప్రసంగాన్ని విన్న తరువాత నేను చాలా గర్వించాను. వారి ఇతర ప్రసంగాలను విన్నట్లుగానే ఈ ప్రసంగాన్ని వినే భాగ్యము నాకు లభించింది. మేధావుల ఆలోచనలలో తేజస్సును నింపునట్లుగా ఎన్నో విషయాలతో ఆ ప్రసంగం నిండి యున్నది. మిర్జా గారు దేవుడు అనుగ్రహించిన శక్తి సామర్థ్యములను కల్గియున్నారు. ఈ శీర్షికయొక్క అన్ని కోణాలలోవారికి పూర్తి అనుభవం గలదు. " వారు ఎలాంటి డిగ్రిని పుచ్చుకోలేదు. ఎలాంటి పరిశోధనలు చేయలేదు. కాని అల్లాహ్ తాలాయే వారికి నేర్పించాడు. "ఈ కారణంగానే వారి ఆలోచనలను మేము గౌరవించునట్లుగా ఉన్నాయి. వారివైపు ప్రత్యేక శ్రద్ధ ఏర్పడుచున్నది. "

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 9, పుట 499)

వివిధ భాషలలో ఆ ప్రసంగాన్ని అనువాదించడం జరిగింది. ఆయా అనువాదములను చదివి ఇతర దేశాల ప్రెస్ వారు, విద్యావంతులు ప్రశంసించారు. ఈ క్రమంలోనే స్పేయిన్‌కు చెందిన సుప్రీం టెర్బినల్ ప్రెసిడెంట్ ఎస్ వై డి జౌస్ కాస్టన్ ఈ ప్రసంగాన్ని చదివి మౌల్వీ కరం ఇలాహి జఫర్ గారికి ఇలా వ్రాసారు. " నేను మీరు పంపిన ప్రసంగానికి చాలా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. దానితో పాటు ఒక పుస్తకం ఉన్నది. దానిని చదవడం వలన నా మనస్సు పులకించింది. చాలా ప్రభావితుడిని అయ్యాను. నేను మీకు నమ్మకాన్ని కల్పిస్తాను. (అల్లాహ్ తాలా) మీకు ఈ దేశంలో (స్పేయిన్) ఈ దేశం బయట కూడ విజయం లభిస్తుంది. ప్రస్తుత కాలం దృష్ట్యా ఈ పుస్తకం చాలా గొప్పగా ఉన్నది. "

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 12, పుట 35)

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి మరణం పట్ల చింతిస్తూ శ్రీనగర్‌కు చెందిన రోషిణి పత్రిక 11 నవంబర్ 1965లో ఈ విధముగా ప్రచురించింది. " ఆల్ ఇండియా కశ్మీర్ కమిటీకి చెందిన ప్రప్రథమ అధ్యక్షులు గౌ॥ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారు మృతి చెందారు అనే విషయం కలిచి వేస్తుంది. " మరల ఇలా వ్రాసారు. " ఒక గొప్ప మేధావి, పరిశీలకులు. ప్రసంగాలలో వారికి సమానులుగా బహుశ ఎవరో ఒక్కరు ఉండవచ్చును. ఎంతగా అనగా, " ఇస్లాం యొక్క ఆర్థిక వ్యవస్థ" మరియు " ఇస్లాం యొక్క నూతన వ్యవస్థ " వంటి చాలా విజ్ఞతతో కూడిన ప్రసంగాలు పుస్తక రూపంలో ప్రచురించబడి చాలా ప్రజామోధ్యం పొందాయి. దీని ద్వారా వారు గొప్ప పండితులు అని స్పష్టముగా తెలుస్తున్నది. అంతర్జాతీయ్య న్యాయస్థానపు న్యాయమూర్తులైన న్యాయమూర్తి సర్ జఫరుల్లాహ్ ఖాన్ గారు కూడ వారి శిష్యులే. వారి పదాలలోనే వారి ఉనికి ద్వారా, వారి సుగుణాల ద్వారా ఒక ఆకర్షితమైన ప్రతిరూపాన్ని ప్రవేశపెట్టబడుతుంది. ఇవన్నియు ఒకే వ్యక్తిలో ఉండడం చాలా అరుదు. ...ఆధ్యాతిక్మక, ప్రాపంచిక విద్యలకు చెలిమ వంటి వారు. " నేడు ముస్లిమేతరులు ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారు. వారు ఆధ్యాత్మిక, ప్రాపంచిక విద్యలకు ఒక చెలిమ వంటి వారు. "వారు సంభాషణలు మరియు ఆచరణల మైదానంలో సమానత్వంను కల్గిన మహోన్నతులు. వారి జీవితపు



అధిక భాగం దైవ స్మరణ, చింతనలో గడిచిపోయింది. అయినా కూడ ఆచరణాత్మక మైదానంలో వారు ఒక పటిష్టనాయకుల వలే, ఒక గొప్ప నాయకుడి వలే కొనసాగారు. ” మరల ఇలా వ్రాసారు. “ గౌ॥ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారిని ప్రతి కశ్మీరియుడు మనస్ఫూర్తిగా అభినందిస్తాడు. ఎందుకనగా కశ్మీర్ స్వతంత్ర్యము విషయంలో వారు చాలా కీలకమైన పాత్రను పోషిం చారు. 1931లో కశ్మీర్ స్వతంత్ర్య ఉద్యమము ప్రారంభమైనది. అప్పుడు వారు రజి గారే ఆల్ ఇండియా కశ్మీర్ కమిటీకి ప్రప్రథమ అధ్యక్షులుగా కొనసాగారు. వారి ఆలోచనల ప్రతిఫలముగానే ఆ ఉద్యమము ఎగిసిపడింది. ఈ ఉద్యమమును గూర్చి ప్రపంచ వ్యాప్తముగా మారుమ్రోగింది. ”

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 23, పుట 184-185)

మరల వెంబిలే కాన్ఫరేన్సు జమాఅత్ చరిత్రలో చాలా ప్రాముఖ్యతను సంతరించు కున్నది. ఈ కాన్ఫరెన్సులో హుజూర్ రజి గారి వ్యాసం చదివి వినిపించడం జరిగింది. ఆ తరువాత ప్రజల అభిప్రాయాలు ఎలా ఉన్నాయి?. వ్యాసం చదివి వినిపించిన తరువాత ప్రెసిడెంట్ గారు సంక్షిప్త పదాలలో రిమార్కు ఇస్తూ ఇలా అన్నారు. “నేను ఎక్కువ మాట్లాడవలసిన అవసరమే లేదు. వ్యాసం యొక్క ప్రత్యేకత మరియు మాధుర్యం స్వయముగా వ్యాసమే చెప్పింది. ” ఇతడు ఆంగ్లేయుడు. “నేను కేవలం నా వైపు నుండి సభికుల వైపు నుండి ఇంత గొప్ప వ్యాసంను క్రమబద్ధీకరించి, గొప్పగా వర్ణిస్తూ, ఉన్నత స్థాయిలో వివరిస్తూ తెల్పిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ గారికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. సభికుల ముఖాలు వారి మనోభావాల ద్వారా నా అభిప్రాయాన్ని ఏకీభవిస్తున్నట్లుగా ఉందని చెబుతున్నట్లుగా ఉన్నాయి. నేను వారి తరుపు నుండి కూడ కృతజ్ఞతలు తెల్పడం వారికి కూడసమ్మతమే అని నేను భావిస్తున్నాను. నేను వారి ప్రాతినిధ్యపు హక్కును చెల్లించిన వాడిని అవుతున్నాను. మరల హజ్రత్ గారిని ఉద్దేశినస్తూ ఇలా అన్నాడు. మీ ప్రసంగం విజయవంతమైనందుకు నేను మీకు శుభాకాంక్షలు తెల్పుచున్నాను. నేడు చదవబడిన మీ వ్యాసం చాలా గొప్పగా ఉన్నది. ”

నివేదికను వ్రాయి వారు ఈ విధముగా వ్రాసారు. “ఒక వ్యక్తి హుజూర్ రజి సన్నిధికి చేరుకొని ఇలా విన్నవించుకున్నాడు. నేను భారతదేశంలో 3 సంవత్సరాలు పని చేశాను. ముసల్మానుల పరిస్థితులను, జీవన విధానాలను అధ్యాయణం చేశాను. ఎందుకనగా నేను ఒక మిష్నరి స్థాయిలో భారతదేశంలో ఉన్నాను. కాని మీరు నేడు ప్రసంగించిన ఈ వ్యాసపు విశిష్టత, స్పష్టత, మాధుర్యంను నేను ఇంతకు ముందు ఎక్కడ వినలేదు. ఈ వ్యాసంను విన్న తరువాత ఆలోచనల పరంగా, క్రమశిక్షణ పరంగా , ఆధారాల పరంగా చాలా ప్రభావితుడిని అయ్యాను. ”

(అల్ ఫజల్ 23 అక్టోబర్ 1924, సంపుటి 12, సంచిక 45, పుట 4)

మొత్తానికి ఇలాంటి అసంఖ్యాకమైన అభిప్రాయాలు ఉన్నాయి. అనేక ఆంశాలపై వారు రజి వ్యాసాలను, ప్రసంగాలను అసంఖ్యాముగా చేశారు. నేను ముందుగా తెల్పినట్లుగా కొన్నింటిని ఉదాహరణగా ప్రస్తావించాను.

పత్రిక ఫతఅల్ అరబ్ దిమిష్కస్‌కు చెందిన ఒక ఉదాహరణను ప్రవేశ పెట్టుచున్నాను. 1924 లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి యూరప్ పర్యటనకు బయలు దేరుతున్న క్రమంలో అరబ్ దేశాలలో కూడ బస చేశారు. ఆ సమయంలో అరబ్ దేశాల ప్రెస్ హుజూర్ రజిను గూర్చి తమ అభిప్రాయాలను ప్రచురించింది. ఈ క్రమంలోనే దిమిష్కస్‌కు చెందిన ఫతహుల్ అరబ్ పత్రిక 10 ఆగష్టు 1924 నాటి ప్రచురణలో ఈ విధముగా లిఖించింది. “ ఈ ఖలీఫా గారు వయస్సు రీత్యా 40 సంవత్సరాలే ఉన్నారు. ముఖముపై నల్లటి రంగులో గడ్డం, ముఖము గోదమ రంగులో ఉన్నది. ముఖములో వైభవం, తేజస్సు నిండియున్నది. రెండు కన్నులు ప్రకాశవంతముగా, తెలివిగలవారని, మేధావులని, విజ్ఞాన వంతులని సూచిస్తున్నాయి. వారు తమ శరీరాకృతి ఎత్తుపొడుగులో మంచును పోలిన తలపాగను చుట్టుకొని నిలబడి ఉన్నారు. వారి మేధస్సు సామర్థ్యములను చూసినచో మీకే అర్ధమవుతుంది. మీరు వారిని అర్థంచేసుకోవడానికి ముందే మిమ్ములను అర్థం చేసుకునే ఒక గొప్ప వ్యక్తి ముందు నిలబడి ఉన్నారు అని తెలుస్తుంది. ” వారు తమ కన్నులతో మిమ్ములను పరీక్షించును. “వారి పెదాల పైన ఎల్లప్పుడు చిరునవ్వు కనిపించును. ” మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిను గూర్చి ఇలా వ్రాసారు. వారి పెదాలపై చిరునవ్వు ఉంటుంది. “ అప్పుడప్పుడు ఆ చిరునవ్వు కనిపిస్తుంది. అప్పుడప్పుడు కనిపించదు. ” ఎల్లప్పుడు నవ్వుచున్నట్లుగా కనిపిస్తుంటారు. మరల వారు చదువుకునే వారిని ఉద్దేశించి ఇలా అన్నారు. “మీరు వారిని ఆ స్థితిలో చూసినచో వారి చిరునవ్వు వెనకాల దాగిఉన్న తేజస్సును చూసి ఆశ్చర్యపోతారు. ”

(ఖాలిద్ మాస పత్రిక, సయ్యదినా ముస్లేహ్ మౌవూద్ సంచిక, జూన్ జులై 2008, పుట 320)

ఇలా అన్యుల అసంఖ్యామైన అభిప్రాయాలు ఉన్నాయి. అది కూడ వారికి కొంత సమయం, తక్కువ సమయం హుజూర్ (రజి)తో ఉండే అవకాశం లభించినది. చాలా ఆంశాలున్నాయి. నేను ముందే తెలిపాను. నేను వాటిని ఏకం చేయించాను. కాని సమయం లేనందున నేను కొన్నింటినే ప్రస్తావించాను. వాటిని కూడ సారంశముగానే ప్రస్తావించాను. అన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించలేదు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం భవిష్యవాణిలో ఏయే ఏయే విషయాలను గూర్చి పేర్కొన్నారో లేదా అల్లాహ్ తాలా వారి (అ) కి తెలిపాడో అవన్నియు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ ముస్లేహ్ మౌవూద్ రజిలో పూర్తి గావించబడ్డాయి. హుజూర్ రజికు అల్లాహ్ తాలా అనుగ్రహించిన విజ్ఞానం, మేధస్సుతో గొప్ప గొప్ప పండితులు కూడ పోటి పడలేరు. వారు రజి అందించిన లిటరేచర్ ఒక జమాఅత్ ఖజానాగా చెప్పుకోవచ్చును. వారి రజి జుమా ప్రసంగాలు, ప్రసంగాలు, వ్యాసాలు అన్నియు సుమారుగా ప్రచురించబడ్డాయి. మరికొన్ని ప్రచురించబడుతున్నాయి. వాటిని మనం చదవాలి. వాటిని అనువాదించు కార్యక్రమము కూడ వేగవంతముగా కొనసాగుచున్నది. ఇన్షా అల్లాహ్ అవి కూడ త్వరగా అందుబాటులోకి వస్తాయి. ఆంగ్ల భాషలో చాలా వరకు అనువాదం పూర్తి అయినాయి. ఇంకా అనువాదం జరుగుతుంది. చిన్న చిన్న పుస్తకాలు ప్రచురించబడ్డాయి అని నా అర్థం. అల్లాహ్ తాలా మనకు ఆ విజ్ఞాన సంపద నుండి ప్రయోజనాన్ని పొందు భాగ్యాన్ని కల్పించుగాకా! (ఆమీన్)

---

(1వ పేజీ తరువాత) కాని ఒక వ్యకిక్తి ఏవిధముగానైతే దేవుడు ఒక్కడే, అతనికి సాటి మరెవ్వరు లేరని, అతడి ఉనికి, మరియు ఏకేశ్వర ఆరాధనపై విశ్వాసం పెంచుకొన్నట్లు అతని ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై తప్పకుండ విశ్వాసం తీసుకరావడం తప్పనిసరి అని, ఇదియే ఇస్లాం యొక్క వాస్తవికత అను విషయంను అనుచర సమాజం నుండి నేటి సమాజం వరకు ఇస్లాంలో ఉన్న అన్ని వర్గాల వారిలో అల్ప వివేకం గలవారికి కూడ తెలియనిది కాదు. అదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల ఆదేశాలు, సూత్రాలపై కూడ విశ్వాసం తీసుక రావడం తప్పనిసరి. ఈ విషయమునే ముసల్మానులకు ఆరంభం నుండే అర్ధమయ్యే విముగా విడమర్చి చెప్పడం జరిగినది. ఈ విశ్వాసంపైనే అనుచర సమాజం పటిష్ఠమైన నమ్మకంను కల్గి యుండడం వలనే వారు తమ ప్రాణాలను కూడ అర్పించిరి. అంతేగాకుండ ఎందరో స్వచ్ఛమైన అనుచరులు ప్రవక్త గారి కాలంలో శత్రువుల చేతిలో ఖైదీలుగా బంధించబడినప్పుడు హజ్రత్ ముమమ్మద్ ప్రవక్త గారి ప్రవక్తుత్వంను తిరస్కరించినచో విముక్తి లభించునని చెప్పినను అనుచరులెవ్వరు ప్రవక్తుత్వంను తిరస్కరించలేకుండిరి. పైగా ఆ లక్ష్యసాధన కొరకే దైవ మార్గంలో ప్రాణాలు అర్పించిరి. ఈ విషయాలన్ని ఇస్లామియా చరిత్రలో ఎంతటి ప్రాచుర్యంను పొందినవనగా ఇస్లామియా చరిత్రను గూర్చి ఏ కొద్ది అవగాహన ఉన్న వ్యక్తులు కూడ నేను వల్లించిన ఈ విషయంను తిరస్కరించలేరు.

(అనుబంధం) ఒకవేళ వారందరు ఏవరైతే ప్రవక్తలను తిరస్కరించి వారితో శత్రుత్వంను పెంచుకొని కేవలం వారి స్వంత విశ్వాసాలతోనే విముక్తి పొందుట సాధ్యమైనచో అవిశ్వాసులందరికి ప్రళయ కాలం నాడు శిక్ష పడే బదులు ప్రవక్తలందరు ఒక రకమైన శిక్షకు గురి అవుదురు. ఎప్పుడైతే వారు తమను వ్యతిరేకించేవారిని, దూషించేవారిని, అవహాస్యం చేయువారిని, తమతో కఠినమైన శత్రుత్వంను ప్రదర్శించినవారిని స్వర్గంలో ఉన్నతమైన మిద్దెలపై కూర్చునుటను చూసి, తమకు లభించే ప్రతి పుణ్యఫలాలో వారిని కూడ భాగాస్వాములుగా చూసి, అంతేగాకుండ మిమ్ము తిరస్కరించినంత మాత్రమున మాకేమి నష్టము వాటిల్లినదని మరోసారి వారు అపహాస్యం చేసినచో ఆ క్షణాలలో ప్రవక్తలకు స్వర్గంలో సంచరించుట కూడ కఠినంగానే ఉండును.

( హఖీఖతుల్ వహీ, రుహాని ఖజాయిన్ , సంపుటి 22, పుట 111-114)

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

కావున వారి వ్యవహారశైలి ఎలా యుండెను? అని ప్రశ్నించిరి. అందుకు వారు సమాధానముగా,

"నేటి వరకు తమ ప్రవక్త పట్ల ఇంత అభిమానం కల్గియున్నా ఏ ముస్లిం వ్యక్తిని నేను చూడలేదు"

(సీరతుల్ మహ్ది భాగం 3, పుట 19)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మొదటి భార్య సంతానము వలన కల్గిన కుమారులలో ప్రథమ కుమారుడు, ఖాన్ బహదుర్ అనే బిరుదును పొందిన క్రీ॥శ॥ మిర్జా సుల్తాన్ అహమ్మద్ గారు. డిప్టి కమిషనర్ అధికారం నుండి పదవి విరమణ పొంది, ప్రపంచములో తన కంటూ గొప్ప ప్రాముఖ్యతను సాధించుకొనిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారి జీవితంలో వారిపై విశ్వాసం తీసుకు రాకున్నను, రెండవ ఖలీఫా గారి కాలంలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

హజ్రత్ బషిర్ అహ్మద్ యం.ఏ (ర) గారు ఇట్లు తెల్పిరి:- వారు అహ్మదీయేతరులుగా ఉన్న రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సులక్షణాలను, వారి అలవాట్లను గూర్చి తెలుసుకోవలనే కుతూహలం నాలో కల్గినందున, నేను వారిని ప్రశ్నించగా, అందుకువారు ఇలా సమాధానం ఇచ్చిరి:-

"నేను ప్రత్యేకించి నాన గారిలో (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారిలో) చూసిన విషయము ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాటను కూడ సహించే వారు కాదు. ఒక వేళ ఎవరైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాట మాట్లాడినను వారి (అ) ముఖం ఎరుపు రంగుగా మారేది. కోపం వలన కన్నులు బెదిరింపుగా చూసేవి. వెంటనే అక్కడి నుండి వారు వేళ్లిపోయో వారు.(మరల ఇట్లనిరి) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని, నాన్న గారు చాలా అభిమానించేవారు, ఇలాంటి ప్రేమను నేను మరోకరిలో చూడలేదు. ఇలా మిర్జా సల్తాన్ అహ్మద్ గారు ఈ మాటనే పదేపదే ఉచ్చరించేవారు"

(సీరాత్-ఎ- తయ్యబా పుట 34, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు.)

అదే విధముగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు స్వయముగా ఇలా తెల్పిరి:- "నేను ఒకరోజు తప్పకుండా మరణించ వలసినదే, ఆ ఆకాశ చక్రవర్తిపై మనస్పూర్తిగా ప్రమాణం చేస్తు తెల్పునది ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గూర్చి చర్చించు నప్పుడు, వారి (స) నామమును ఉచ్చరించు వేళలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కన్నుల వెంట నీరు దారలుగా కారక పోవడంను, నేను ఏన్నడు చూడలేదు. వారి (అ) హృదయము, మేథస్సు శరీరమంతయు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో మునిగి పొయినది."

శ్రోతలారా! హజ్రత్ మౌలాన గులాం రసూల్ రాజీకి గారు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల మిర్జాగులాం అహ్మద్ గారికి గల ప్రేమాభిమానలను వీక్షించే అహ్మదీయ్యత్‌ను స్వీకరించిరి. వారికి హజ్రత్ మౌల్వీ ఇమామోద్దీన్ (ర) గారి సన్నిధిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ సలల్లాహు (అ) రచనలలో ఒకటైన ఆయినా కమాలాతే ఇస్లాం, మరియు ఆ రచనలలో గల కొన్ని పద్యాల పుటలు లభించగా వాటిని చూసి వారు ఇట్లు తెల్పిరి.:-

"నేను పద్యాల పుటలు చదవడం ప్రారంభించగానే అందులో ఈ పద్యమును వచ్చినది."

ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం ఉనికిలో అద్భుత తేజస్సు గలదు.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికియే అద్భుత వజ్రవైఢూర్యం.

నేను ఈ పద్యమును ప్రారంభము నుండి చివరి వరకు శ్రద్ధతో చదివాను. ఫలితముగా నాలో ఏర్పడిన భావతత్వం వలన నా కన్నుల వెంట నాకు తెలియకుండానే కన్నీటి దారులు ప్రవహించసాగెను. నేను చివరి పంక్తికి,

"వాస్తవానికి మహత్యములు నేడు బహీర్గతము కాకున్నను -ముహమ్మద్ (స) శిష్యుడి ద్వారా అవి నేడు బహిర్గతమగును."

వరకు చేరుకోగానే ఇంతటి అద్భుత మహత్యమును ప్రదర్శించు ఆ మహా పురుషుని సాన్నిహిత్యం లభించినచో ఎంత భాగుండునో అని హృదయములో ఆ కాంక్ష మెదలయ్యెను. ఆ తరువాత నేను ఆ పద్యమును పూర్తిగా చదివి ఆ పుటను త్రిప్పి చూడగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి మరో పద్యపు లేఖనమును పొందినాను.

నలువైపుల నా దృష్టిని కేంద్రికరించి చూసాను.- హజ్రత్ ముహమ్మద్ (స) వంటి ధర్మమును, నేను ఎక్కడ చూడలేదు.

ఈ పద్యమును కూడ చదువుచూ,

"అవిశ్వాసుడు, మొసగాడు, కపటుడు, అని నాకు నామకరణం చేసారు.

సమాజ చింతనలో ఎన్నో పేర్లు పెట్టబడ్డాయి నాకు."

నేను ఈ పంక్తి వరకు చేరుకోగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము అవిశ్వాసుడు మొసగాడు, కపటుడు అని పిలుచూ వారిపై నా హృదయములో చాల కోపం కల్గినది. మౌల్వీ ఇమామోద్దీన్ (ర) గృహము నుండి బయటికి వచ్చినచో ఆ మహపురుషున్ని గూర్చి తెలుసుకోవలనే తపన నాలో కల్గుచుండెను. అందుకే వారి రాక కోసం ఎదురు చూస్తున్నాను. మౌల్వీ గారు ప్రాంగణంలోకి రాగానే ఈ పద్యాలు ఏ మహా పురుషునివి. వారు ఏ యుగానికి చెందినవారని నేను ప్రశ్నించగా, మౌల్వీ గారు (ర) ఈ వ్యక్తి పేరు మౌల్వీ గులాం అహ్మద్. వారు తానే మసీహ్ మరియు మహ్ది నని కూడ వాగ్దనం చేసినారని, గుర్దాస్‌పూర్ జిల్లా ఖాదియాన్ గ్రామములో నేటికి యున్నారని సమాధానం ఇచ్చిరి. ఆ సమాధానం వినినా వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)గారి కోసం నా నోటి నుండి వచ్చిన మొదటి పదం,"

"ప్రపంచ మొత్తములో వీరిని మించిన ముహమ్మద్ ప్రవక్త అభిమాని మరొకరు లేరు కావచ్చును."

(హయాతె ఖుదూసి పుట 16-18)

ప్రియ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అనుచర వర్గంలో ఒకరు ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు ఉండేవారు, వారు ఉన్నత చదువులు చదువక పోయినను, సమయస్పూర్తితో సమాధానం ఇచ్చే వారి లక్షణం వలన వారిని ఆచార్యులని పిలుచుకొనే వారు. వారు చాలా స్వచ్ఛత గలవారు. కాని క్రోపము, ఉద్రేకముల సమయంలో అప్పుడప్పుడు వారు తమ సమతూల్యతను పోగొట్టుకునే వారు. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సమావేశ మందిరంలో ఒక అనుచరుడు ఫలాన చోట, ఫలాన వ్యతిరేకుడు హుజుర్ గారిని ఉద్దేశించి చాలా చులకనగా మాట్లడినాడు, దూషించినాడని, తెల్పగా ఈ ఆచార్యుల వారు చాలా ఉద్రేకమునకు లోనై, ఒకవేళ అక్కడ నేను ఉన్నచో అతని తలను పగల కొట్టె వాడినని సమాధానం ఇచ్చిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అలా చేయకుడదని, మనము సహనం, ఓర్పు రెండింటినీ ప్రదర్శించాలని వారికి నచ్చజెప్పిరి. అందుకు ఆ ఆచార్యుల వారు కోపంలో ఉన్నందున ఆవేశంతో ఇలా అనిరి. వా! మీ నాయకున్ని (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను) ఎవరైన ఏమైన అన్నచో వెంటనే వారిని ముబాహిల కోసం ఆహ్వానించి, వారిని నరకమునకు పంపుతారు. కాని మేము మాత్రం మా గురువుని ఎవరైన, ఏమైన అన్నచో సహనం వహించలా?.

శ్రోతలారా! ఆచార్యుల వారు ఇక్కడ దురుసుగా వ్యవహరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను మించి సహనం పాటించిన వారు ఈ ప్రపంచములో ఎవరున్నారు?, ఎక్కడున్నారు?, అయినా కూడ ఈ చిన్న వాక్యము ద్వారా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి గల అభిమానం బహిర్గతమవుతుంది. ఇందుకు ఉదా॥ ఈ ప్రపంచములో మరెక్కడా మనకు లభించదు.

శ్రోతలారా! హజ్రత్‌ముహమ్మద్ (స) గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎంతో పౌరుషం ఉండేది. చూపరులకు పదునైన ఖడ్గంలా కనిపించేది. ఈ క్రమంలో ఒక వాక్యము వినిపించెదను. ఇది ఒక ముస్లిమేతర ధార్మిక నాయకుడిని వాక్యం. అతడు ఆ కాలంలో ఎంతో, ధైర్యంగా హజ్రత్ ముహమ్మద్ (స) కు వ్యతిరేకముగా దూషణలు చేసేవారు. అతని నాలుక వారి (స) కు వ్యతిరేకముగా కత్తెర వలె పని చేసేది. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రైలు కోసం ఎదురు చూస్తూ స్టేషన్‌లో కూర్చుండిరి. ఆ వ్యక్తి వారి వద్దకు వచ్చి వారి (అ) కి సలాము చేసెను. అతని సలాంకు హుజూర్ (అ) ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తమ దృష్టిని మరొక వైపు త్రిప్పుకొనిరి. అతడు రెండవసారి రెండవ వైపుకు తిరిగి సలాం చేసేను. అయినా కూడ హుజూర్ (అ)గారు మౌనం పాటించిరి. అందుకు ఆ ముస్లిమేతర ధార్మిక పండితుడు నిశబ్దంగా వెనుదిరిగి వెళ్ళి పోయెను. అక్కడ వున్న అనుచరులలో ఒకరు బహుశా హుజూర్ గారు అతని సలామును వినలేదు కావచ్చునని భావించి, హుజూర్ సన్నిధికి వెళ్ళి, హుజూర్ ఫలాన వ్యక్తి మీకు సలాములు తెల్పినాడు అని విన్నవించెను. ఆ అనుచరుడి నోటి వెంట ఆ పదాలు వినగానే

"మన ప్రవక్తను దూషించుచూ, నాకు సలాములు తెల్పుచున్నాడా,"

అని హుజూర్ (అ) ఆవేశంతో సమాధానం ఇచ్చిరి.

గౌరవనీయులైన శ్రోతలారా! హుజూర్ గారికి ఎంతో మంది హిందువులు, సిక్కులు, మొ॥ వారు మిత్రులు గలరు. వారందరితో ఎంతో అన్యోన్యతతో మెలిగే వారు. కాని ఒకసారి పౌరుషం చూపవలసిన సమయం వచ్చినప్పుడు వారు తప్పకుండా పౌరుషంను ప్రదర్శించేవారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) గారు, హుజూర్ గారికి ప్రవక్త (స) పట్ల గల పౌరుషంను గూర్చి వివరించుచూ ఒక వాక్యమును ఇలా వినిపించిరి.

"రెండవ ఖలీఫా గారు మాకు ఇలా వినిపించే వారు. డిసెంబర్ 1907వ సం॥లో ఆర్యులు వచూవలి లాహౌర్‌లో జల్సా ఏర్పాటు చేసారు. ఆ జల్సాకు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 01 JUN 2023 Issue No. 22.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఇతర ధర్మాల వారిని ఆహ్వానించిరి. వారి ఆహ్వానాన్ని స్వీకరించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక ఉపన్యాసంను వ్రాసి, హజ్రత్ మౌల్వీ హకీం నూరోద్దీన్ (ర) గారి పర్యవేక్షణలో కొంతమంది జమాఅత్ సభ్యులను ఆ జల్సాలో పాల్గొనుటకు పంపిరి. కాని ఆర్యులు నిబంధనలను ఉల్లంఘిస్తూ వారి ఉపన్యాసములో హజ్రత్ ముహమ్మద్ (స) ని దూషించు పదములను చాలా కఠినముగా ఉపయోగించిరి. ఆ కార్యక్రమము గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు సమాచారం అందగానే వారు (అ) మన జమాఅత్ సభ్యులు ఆ సమావేశం నుండి ఎందుకు లేచి బయటకు రాలేదని వారిపై ఆక్రోషంను ప్రదర్శించిరి. అంతే గాకా హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించు సమావేశంలో ఒక ముస్లిం వ్యక్తి కూర్చొని ఉండడం అత్యంత అల్పమైన విశ్వాసి లక్షణమన్ని కూడ తెల్పిరి. ఆ సందర్భములో వారి (అ) ముఖము ఎర్రగా మారినది. అంతేగాకా మన సభ్యులు ధార్మిక పౌరుషంను ప్రదర్శించలేదని, ఆర్యులు దూషించడం ప్రారంభించిన వెంటనే అక్కడి నుండి రావలసినదని వారు (అ) చాలా కోపగ్రస్థులైరి."

(సీరతుల్ మహ్దీ, భాగము1, ఉల్లేఖనం సంఖ్య 196)

ప్రియ శ్రోతలారా! ఆ సమావేశంలో ఆర్యులు ఇస్లాం ధర్మముపై, ఇస్లాం ధర్మస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవితంపై చేసిన ఆరోపణలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ రచనలో ఒకటైనా చష్మామాఆరుఫత్ పుస్తకంలో కూలంకుశంగా సమాధానాలను వ్రాసిరి. అదే విధముగా హజ్రత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుగ్రహం మరియు ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని విజ్ఞాన, వివేక ఆధారాలతోనే గాకా, తమ ఉనికిని కూడ అందుకు ఆధారముగా చూపిరి.

ఇస్లాం ధర్మము సజీవ మైనదని, తెల్పుచు వారు (అ) ఇతర ధర్మాల వారిని పోటికి ఆహ్వానించుచూ ఇట్లు తెల్పిరి.:-

ఈ భూమిపై ఇస్లాం ధర్మము ఎంత పవిత్రమైనదనగా, దాని సత్యతను నిరూపించుటకు ఒకవేళ అవిశ్వాసులందరు ఒకవైపు ఉండి, మరోవైపు నేను ఒక్కడినే ఉంటూ, మా దైవ ఆస్థానంలో ఏదేని అద్భుతంను ప్రదర్శించమని ప్రార్థించినచో అతడు తప్పకుండా నా ప్రార్థనను ఆలకించి నాకు సహాయమును అందించునని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. కాని గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ఆ సహాయం నేను వారందరి కన్నా ఉత్తముడైనందునే కాకుండా కేవలం నేను మనస్ఫూర్తిగా హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వాసించిన కారణం చేతనే లభించును.'' (చష్మా-ఎ-మాఆరుఫత్-పుట 324)

అదే విధముగా 1893 వ సం।। లో అమృతసర్ పట్టణ సమీపంలో గల జండియాల అనే ప్రాంతంలో క్రైస్తవులతో (జంగే ముఖద్దస్) పవిత్ర యుద్ధం నామముతో చర్చా సమావేశం నిర్వహించబడినది. డాక్టర్ మార్టన్ క్లర్క్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు వారి (అ) అనుచరులను తేనేటి విందుకు ఆహ్వానించగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కేవలం అతడు హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించి నందున మరియు వారి (స) ని అసత్యపు ప్రవక్తగా (నవూజ్ బిల్లాహ్) భావించినందున ఆ తేనేటి విందును నిరాకరించిరి. ఆ ఆహ్వానంను వారు (అ) ఇష్టపడకుండిరి. అంతే గాక వారి తప్పుడు సిద్ధాంతాలను ఖండించే విషయములో కాకుండా మరే సందర్భములో కూడ వారితో కూర్చోవడానికి మన మనస్సు అంగికరించ కూడదని తెల్పిరి.

(సీరత్ మసీహ్ మౌవూద్ (అ) సేకరణ యాకుబ్ అలీ ఇర్ఫాని గారు 272)

ప్రవక్త పట్ల గల పౌరుషమునకు చెందిన మరోక సంఘటనను వినుము.:-

వారి (అ) పినతల్లి (మిర్జా గులాం హైదర్ గారి భార్య) గారి నోటి నుండి ప్రవక్త సల్లల్లాహ్ (అ) ను గౌరవించుటలో చిన్న తప్పిదము జరిగినది. అందుకు వారికి తమ పినతల్లి పట్ల గల గౌరవ మర్యాదలు, ప్రేమ పూర్వక భావాలు ఉన్నా కూడ, వారి (అ) కి ఆ సంభాషణ వలన చాలా బాధ కల్గినది, ఫలితముగా వారు భుజించుచున్న భోజనంను వీడి వారి ఇంటి నుండి బయటకు వచ్చిరి. ఆ తరువాత వారి ఇంటికి వెళ్ళడమే మానివేసిరి. (సీరత్ మసీహ్ మౌవూద్, సంపుటి 2, పుట 270)

అల్లాహ్! అల్లాహ్! తమ ప్రియతమ గురువు కోసం ఎంతటి పౌరుషం, ఎంతటి ఉన్నత్తమైన ఆదర్శమును, సులక్షణాలను ప్రదర్శించుటకు ధైర్యం చూపిరి.

గౌరవనీయులైన శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరించిన కాలంలో ఇస్లాం ధర్మము ఇతర ధార్మికులతో ఎంతో అవమానము, ఎన్నో ఆరోపణలను ఎదుర్కొను చుండెను. ప్రత్యేకించి క్రైస్తవ ఫాధ్రిలు హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవనంపై హృదయ విషాదకర మాటలతో దాడులు చేయసాగిరి. వారి అవమానాలతో, వారి హేళనలతో, వారి దుష్పదాలతో విసుగు, కలత చెందిన వారు (అ) ఇట్లు హెచ్చరించిరి.

"ఆ వ్యతిరేకులు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితం, వారి సులక్షణాలపై చేసే హేళన, దుస్సంభాషణలు నా హృదయాన్ని గాయపర్చినాయి. దేవుని పై ప్రమాణం చేసి చెబుతున్నాను. నా సంతానమంతయు మరియు వారి సంతానము, వారి సంతానపు సంతానము, నా మిత్రులు, నా సహాయకులు, నా సన్నిహితులు నా కన్నుల ముందు హతమార్చబడినను లేదా నా చేతులు, కాళ్ళు నరకి వేసినను, నా ఆకాంక్షలన్ని నానుండి దూరం చేసినను నాకు ఎలాంటి బాధ కలుగదు కాని, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అపవిత్ర దాడులు చేసినచో వాటి కన్న అధికముగా బాధ కల్గును. "

(అనువాదము: అరబీ ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి5, పుట 15)

ప్రియమైన శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రియతమ నాయకుడి అనుసరణలో ఎంతగా లీనమైనారో మనకు ఈ విషయము ద్వారా తెలియును. వారి(అ) జీవితంలోని ప్రతి అడుగులో, ప్రతి కదళికలో వారి(అ) గురువు గారి అనుసరణకు చెందిన ఆనవాళ్ళు మనకు అధికముగా లభించును. ఈ ఆంశంలో నేను ముందుగా హజ్రత్ డా।। మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారి ఒక ప్రమాణ పూర్వక అంశంను మీకు వినిపించెదను. వారు ఇట్లు తెల్పిరి:

"నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా.........హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి హజ్రత్ ఆయిషా (ర) " కానా ఖుల్ఖుహు ఖుర్ఆన్" అని సత్యమును పలికినట్లు, నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి "కానా ఖుల్ఖుహు హుబ్బ ముహమ్మదిన్ వ ఇత్తబాయిహి అలైహిస్సలాం అని నిశ్చయముగా తెలుపెదను" (సీరతుల్ మహ్దీ, ఉల్లేఖన సంఖ్య 975)

అనగా ఏ విధముగానైతే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సులక్షణాలు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణముగా యుండెనో, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సులక్షణాలు కూడ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమకు మరియు అనుసరణకు, సంపూర్ణ విధేయతకు అనుకూలముగా యున్నవి.

ఒక వాజ్యము విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని రోజులు గుర్దాస్పూర్‌లో బస చేసిరి. వేసవి కాలం అయినందున రాత్రి వేళలో కూడ వేడి ప్రభావం అధికముగా యుండెను. హుజూర్ (అ) గారు రాత్రి వేళలో విశ్రాంతితో నిద్రించుటకు అనుచరులు హుజూర్ (అ) గారి కోసం భవనంపై మంచమును వేసి యుంచిరి. కాని ఆ భవనమునకు చుట్టు రక్షణ గోడలు లేనందున హుజూర్ గారు అచట నిద్రించుటకు సముఖత చూపలేదు. పైగా రక్షణ గోడలు లేని భవనంపై నిద్రించకూడదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు మీకు తెలియదా? అని తమ అనుచరులను కూడ మందలించి, ఆ రాత్రి క్రింది గదిలోనే నిద్రించిరి. (సీరతే తయ్యబా, పుట 109)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక రోజు తమ గదిలో నిద్రించుచుండిరి. ఆ రోజే ఇతర ప్రాంతాల నుండి వచ్చిన అతిథులు కూడ వారి (అ)తో అదే గదిలో నిద్రించుచుండిరి. రాత్రి వేళలో ఎవరో ఒకరు వచ్చి హుజూర్ (అ) గారి కోసం తలుపు తట్టగా, అచట నిద్రించుచున్న అతిథులలో ఒకరు మేల్కొని తలుపులు తెరుచుటకు లేచుచుండెను. వారిని చూసి హుజూర్ (అ) గారు " ఆగండి. మీరు అతిథులు, అతిథులను గౌరవించాలని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉపదేశించిరి," అని తెలుపుచూ వారే స్వయముగా వెళ్ళి తలుపులు తెరిచిరి. (సీరతే తయ్యబా, పుట 110)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz